వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 01 మార్చి 2023

## శిక్షణలో నేర్చుకున్న అంశాలతో మెలకువలు సాధించాలి


శిక్షణను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : విద్యార్థులు శిక్షణలో నేర్చుకున్న అంశాలతో మెలకువలు సాధించాలని జిల్లా కలెక్టరు విజయ్ రామరాజు అన్నారు. పులివెందులలోని న్యాక్ కేంద్రంలో సోలార్ ఇంజినీరింగ్‌పై జరుగుతున్న శిక్షణను ఆయన పరిశీలించారు. ట్రైనీలు చెప్పే అంశాలు అర్థమవుతున్నాయా లేదా అని అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్రాక్టికల్ ల్యాబ్ సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల తహసీల్దారు మాధవ క్రిష్ణారెడ్డి, సీడాప్ జేడీఎం వేణుమాధవ్, ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజరు డి.నాగార్జున, న్యాక్ ఏడీ రాకేష్, సీడాప్ సిబ్బంది పృథ్వి, న్యాక్ ఇన్‌ఛార్జి చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి హాని కలిగిస్తున్న వైకాపా ప్రభుత్వం



వేంపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం పర్యావరణానికి హాని కలిగించడం దురదృష్టకరమని మాజీ మంత్రి, అధికార భాష సంఘం మాజీ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి స్వగృహంలో మాజీమంత్రి మండలి బుద్ధప్రసాద్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మేధావుల మౌనం సమాజానికి చేటు తెస్తుందని చెప్పారు. ప్రకృతి వనరులైన గనులు, ఇసుక, మట్టిని వైకాపా ప్రభుత్వం దోచేస్తున్నట్లు చెప్పారు. పర్యావర ణానికి హాని కలిగించే అంశాలను ఈ ప్రభుత్వమే కలిగిస్తున్నట్లు ఆరోపించారు. సహజ వనరులను కాపాడే బాధ్యత, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రం ప్రాథమిక విద్యను తెలుగు లోనే అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అశోకుడు చెట్లు నాటెను.. జగన్‌రెడ్డి చెట్లు నరికేసెను అన్న చందంగా మారిందని ఎద్దేవా చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, నరసింహారెడ్డి, రామకృష్ణ, చెన్నకేశవ, అమర్, ఉత్తన్న, శివ, వెంకటేష్, బద్రి రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో వైద్య సదుపాయాల పటిష్టతకు రూపకల్పన

### అన్ని విభాగాల్లో అవసరమైన వైద్య పరికరాల కోసం ప్రతిపాదనలు

### హెచ్‌డిఎస్ సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు



కడప, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న జిల్లా సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్)ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని హెచ్.డి.ఎస్. ఛైర్మన్, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సభ్యులను ఆదేశించారు. మంగళవారం రిమ్స్ ప్రభుత్వ వైద్యకళాశాల బోర్డు మీటింగ్ హాలులో కలెక్టర్, జిజి హెచ్ హెచ్ డీఎస్ ఛైర్మన్ విజయ్ రామరాజు అధ్యక్షతన జరిగిన 50వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కేవలం జిల్లా ప్రజలకు మాత్రమే కాకుండా రాయలసీమ స్థాయిలో కూడా ప్రజలకు అత్యుత్తమ, మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. సువిశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంతో మెరుగైన వైద్యసేవలతో వేలాది మంది ప్రజలు ప్రతి నిత్యం ప్రాణ రక్షణ కల్పిస్తున్న జిజిహెచ్ ఆసుపత్రిని.. మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని హెచ్.డి.ఎస్. సభ్యులకు సూచించారు. జిజిహెచ్ పరిధిలో ఇప్పటికే చాలా అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని, అందులో భాగంగానే.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కేన్సర్ రీసెర్చ్ ఆసుపత్రి, నేత్ర వైద్యశాల, మానసిక వైద్యశాలలు అందుబాటులోకి రానున్నాయన్నారు. రాయలసీమలోనే అత్యాధునిక వైద్య సేవలు అందించే మెడికల్ హబ్‌గా వైఎస్ఆర్ జిల్లా జిజిహెచ్ విస్తృత సేవలు అందించనుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యం దిశగా జిజిహెచ్ అభివృద్ధి సొసైటీ ముందుకెళుతోందన్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాల వైద్యాధిపతులతో ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసుకుని సంబంధిత వార్డుల్లో కొరత లేకుండా అవసరమైన వైద్య పరికరాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. వైద్య విభాగాధిపతులు కేవలం వైద్యం వరకే పరిమితం కాకుండా ఆయా విభాగాల్లో పరికరాల నిర్వహణ, యాజమాన్యంపై కూడా దృష్టి సారించాలన్నారు. జిజిహెచ్‌లో ఉన్న అత్యంత విలువైన, అధునాతన వైద్యపరికారాలను నిర్లక్ష్యంగా ఉపయోగిస్తే సహించేదిలేదని, శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రుల్లో కంప్లైంట్ బాక్సులను ఏర్పాటు చేయాలని సొసైటీ సభ్యులను ఆదేశించారు. అంతేకాకుండా.. ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సల సంఖ్యను పెంచాలన్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాల్లో అవసరమైన మందులను ప్రణాళికాబద్ధంగా నిల్వ ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను కూడా పటిష్టం చేయాలన్నారు. రక్తనిధి కేంద్రంలో.. అన్ని రకాల పేషంట్లకు అత్యవసరమైన అన్ని గ్రూపుల రక్తాన్ని అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో వహనాల పార్కింగ్ క్రమబద్దీకరణ, సీసీ కెమెరాల నిరంతర నిఘా ఉంచాలన్నారు. వైద్య సిబ్బంది కోసం.. క్యాంటీన్ ను కూడా నిర్వహణలోకి తీసుకురావాలన్నారు. ఆసుపత్రిలో నిరంతారాయ విద్యుత్, ఇంటర్నెట్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్ ఎం కళాశాల విద్యార్థుల కోసం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సహకారంతో క్రికెట్ స్టేడియంను కూడా ఏర్పాటు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని.. అందుకు అవసరమైన స్థలాన్ని కూడా చూడాలన్నారు. భవిష్యత్తులో.. జిజిహెచ్ ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు, వైద్య సిబ్బందిని కోరారు. అనంతరం.. జిజిహెచ్ లోని అన్ని విభాగాల వైద్యాధిపతులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయా విభాగాల్లో అవసరమైన వసతులు, సదుపాయాలు, వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అజెండా మేరకు.. పూర్తి వివరాలను చర్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు, నూతన పరికరాలు కొనుగోలుకు సంబంధించి సొసైటీ ఆమోదం తెలపడం జరిగింది. ఇప్పటికే.. పురోగతిలో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే.. జిల్లా సర్వజన ఆసుపత్రి అభివృద్ధిలో.. పారిశ్రామిక, వాణిజ్య వేత్తలను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.కెఎస్ఎస్ వెంకటేశ్వర రావు, సిఎస్ ఆర్ఎంఒ డా.వై. శ్రీనివాసులు, ఏపీ ఎంఎస్ఐడీసీ ఇఇ ఎ. బి. సురేంద్రనాథ్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.కె.నాగరాజు, ఏపీ వివిపి డిసిహెచ్ఎస్ డా.వై. హిమదేవి, నర్సింగ్ సూపరింటెండెంట్ మాధురి తదితర హెచ్.డి.ఎస్. సభ్యులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా. శ్రీధర్, శ్వేత, అన్ని విభాగాల వైద్యాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి వైజ్ఞానిక ప్రదర్శనలే రేపటి పరిశోధనలకు దోహదం

### కలలు కనండి... సాకారం చేసుకోండి

### సైన్స్‌ఫేర్‌లో విద్యార్థుల ప్రతిభ



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త పాఠశాల, హైస్కూల్ విద్యలో విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు సిద్ధం చేసేందుకు ఉపాధ్యాయులు స్ఫూర్తి దాయకంగా ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు పరిశోధనలు చేసేందుకు మక్కువ చూపుతారని పలువురు సైన్స్ ఉపాధ్యాయులు, లెక్చరర్‌లు పేర్కొన్నారు. జాతీయ సైన్స్‌డే సందర్భంగా స్థానిక శ్రీచైతన్య స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజు హైస్కూల్, బోయనపల్లెలోని శాన్వి హైస్కూల్లో మంగళవారం విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు. వివిధ నమూనాలను ఆవిష్కరించారు. సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలను రెండంకెల విధానంలో నిర్వహించి ప్రతి తరగతిలోను అన్ని సెక్షన్లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, రెండు విభాగాల్లోను అందజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను రాజు హైస్కూల్ సిఇఒ మోహ న్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రఘురామరాజులు అందజే శారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇన్‌ఛార్జి శేషారెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు జ్యోతి, వాణి, నరహరి, ఖాసిం, వెంకటేశ్వర్లు, నరసింహా, కోఆర్డినేటర్‌లు గురు, హబీబ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీచైతన్య హైస్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన వాటిలో అద్భుత ప్రదర్శనలకు ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్‌రెడ్డి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. శాన్వి హైస్కూల్లో సైన్స్ ప్రదర్శనలను కరస్పాండెంట్ శరత్‌కుమార్‌రాజు పరిశీలించారు. హైడ్రాలిక్ బ్రిడ్జి నమూనా ఆకట్టుకొంది. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం సైన్స్ విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలను పరిశీలించారు. ప్రతిభ చూపినవారికి బహుమతులు అందజేశారు. అలాగే అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్‌డే సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షిపణి పితామహుడు అబ్దుల్‌కలాం అన్నట్లు విద్యార్థులు కలలు కనాలని... వాటిని సాకారం చేసుకోవాలని పేర్కొన్నారు. నేటి చిన్న ప్రదర్శనలే భవిష్యత్తులో పరిశోధనలకు నాంది పలికి భావిభారత శాస్త్రవేత్తలు తయారయ్యేలా చేస్తుందన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చే విధంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పనిచేయాలి

- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయడం అందరి బాధ్యత అని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలో మంగళవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చే విధంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పనిచేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఇతర వైకాపా నాయకుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను ఎంపీ ప్రారంభించారు. కొత్తగా నియమించిన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అందుకు అవసరమైన ప్రత్యేక బ్యాడ్జిలు, ప్రజా మద్దతు పుస్తకాలు, కరపత్రాలు, మొబైల్ స్టిక్కర్లు, డోర్ స్టిక్కర్లు, ఇతరత్రా వాటిని ప్రజల ముందు ఉంచాలన్నారు. అదే విధంగా రాబోయే ఎన్నికల్లో గృహ సారథులు, కన్వీనర్లకు అందించిన బాధ్యతలను అకుంఠిత దీక్షతో నిర్వహించి వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిని చేసేందుకు అందరు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పుష్ప'గిరి'ప్రదక్షిణకు పూర్తయిన ఏర్పాట్లు

- నేడే గిరి ప్రదక్షిణకు పీఠాధిపతి మహూర్తం
- 60 సంవత్సరాల తరువాత గిరి ప్రదక్షిణ పున: ప్రారంభం



కమలాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: ధార్మిక సంస్థలు, ప్రముఖుల సహకారంతో ఏర్పాట్లు పుష్పగిరిలో గిరి ప్రదక్షిణ కోసం ముమ్మరం చేశారు. పనులు సంతృప్తిగా సాగుతున్నాయి. తమిళనాడులోని అరుణాచలంలో గిరి ప్రదక్షిణకు విశేష ప్రాచుర్యం ఉంది. సరిగ్గా అలాంటి కార్యక్రమమే పుష్పగిరిలో నిర్వహించాలని జిల్లాకు చెందిన కొందరు ధార్మిక సంస్థల ప్రతినిధులు రెండు మాసాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మార్చి 1న ఈ కార్యక్రమం నిర్వహించాలని పుష్పగిరి ప్రస్తుత పీఠాధిపతి మహూర్తం కూడా నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి తక్కువ సమయంలో ఏర్పాట్లు చేయాల్సి ఉండడంతో నిర్వాహకులు కొండ చుట్టూ దారి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గిరి ప్రదక్షిణ అనగానే మనకు సాధారణంగా అరుణాలచం గుర్తుకు వస్తుంది. అయితే మన కడప జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం, పర్యాటక ప్రాంతం అయిన పుష్పగిరి కొండ చుట్టూ సుమారు 60 సంవత్సరాల క్రితం గిరి ప్రదక్షిణ జరిగేదని, దాన్ని పునరుద్ధరించడం ఈ క్షేత్రానికి కాకుండా జిల్లాకు అన్ని విధాలా శ్రేయస్కరమని పలువురు ధార్మిక వేత్తలు భావిస్తున్నారు. కడప నగరానికి చెందిన న్యాయవాది, రాష్ట్ర దేవాలయాల పరిరక్షణ సమితి సట్టి భారవి ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. పలువురు పండితులను కలిసి గిరిప్రదక్షిణ విషయాన్ని ధ్రువీకరించుకున్నారు. విషయాన్ని సంబంధిత ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై పూర్తిగా సహకరిస్తామని పెద్దలు హామీ ఇవ్వడంతో గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు ప్రారంభించారు. జిల్లా దేవాదాయశాఖాధికారులను ఆర్థిక సాయం కోరారు. పుష్పగిరి ప్రస్తుత పీఠాధిపతిని కలిసి ఈ విషయంపై చర్చించామన్నారు. మార్చి 1న పుష్పగిరిలో గిరి ప్రదక్షిణకు ముహూర్తం నిర్ణయించారు.

**కొండ చుట్టూ రోడ్డు..**

కొండ చుట్టూ జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయి. ప్రస్తుతం పుష్పగిరిలో ఉన్న కొండ చుట్టూ గిరి ప్రదక్షిణలు చేయాలని నిర్ణయించినా సరైన దారి లేకపోవడంతో తొలుత రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించారు. కొండ చుట్టూ దాదాపు 12 కి.మీ నడవాల్సి ఉండగా సగానికి పైగా మార్గంలో రాళ్లు, ముళ్ల పొదలు ఉండడంతో వాటిని శుభ్రం చేసి తాత్కాలికంగా రోడ్డు వేసేందుకు వివిధ యంత్రాలతో పనులు చేపట్టారు. జిల్లా నలుమూలల గ్రామాల్లో ప్రచారం చేసి ప్రదక్షిణ నాటికి పెద్ద ఎత్తున జనసమీకరణ చేసేందుకు కూడా స్థానిక పెద్దల సహకారంతో ప్రయత్నాలు చేస్తున్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్

- ఆపరేషన్ ముస్కాన్ స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 44 మంది చిన్నారులకు విముక్తి కల్పించిన పోలీసులు
- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలి - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ఐసీడీఎస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, కార్మిక శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా రైల్వేస్టేషన్‌లు, బస్ స్టాండ్‌లు, ఫుట్‌పాత్‌లు, హోటళ్ళు, దాబాలు, ఆటో గ్యారేజ్‌లు, కుటీర పరిశ్రమలు, ఫ్యాక్టరీలలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. బాల కార్మికులుగా మార్చబడ్డ వీధి బాలలు, అనాథ బాలల కోసం సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 44 మంది చిన్నారులకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. ఇందులో ముగ్గురు బాలికలున్నారు. ఇందులో భిక్షాటన చేస్తున్న 8 మంది చిన్నారులను గుర్తించడం జరిగిందన్నారు. అందరినీ వారి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగిందన్నారు. పిల్లలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్బురాజన్ హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. బాలల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని, నేటి బాలలే రేపటి పౌరులన్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు.

## రైతులు సకాలంలో రుణాలు చెల్లించండి

–డిసిసి బ్యాంక్ సీఈవో రాజేంద్రకుమార్



రాయచోటి.ఫిబ్రవరి28 ప్రభాతవార్త రైతులు డిసిసి బ్యాంక్‌ల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే రైతులకు ఎంత ఆదాయం ఉంటుందని డిసిసి బ్యాంక్ సీఈవో రాజేంద్ర కుమార్ కోరారు. మంగళవారం రాయచోటి డిసిసి బ్యాంక్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలు సంవత్సరం చెల్లిస్తే 7శాతం వడ్డీ ఉంటుందని అలా చెల్లించని పక్షంలో 13శాతం వడ్డీ పడుతుందని దాని వల్ల రైతులకు వడ్డీ అసలు ఎక్కువయ్యి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని దీని దృష్టిలో పెట్టుకుని రైతులు రుణాలు సక్రమంగా చెల్లిస్తే బ్యాంక్‌ల ద్వారా అన్ని విదాల మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. తమ బ్యాంక్ ద్వారా చిన్న తరహారుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సక్రమంగా చెల్లిస్తే ప్రతి సంవత్సరం వారికి లోన్ అమౌంట్ పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలకు సంబంధించి డిసిసి బ్యాంక్ రైతులకు ప్రజలకు అన్ని రకాల సేవలు, రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు

# శాసన మండలి ఎన్నికల బ్యాలెట్ పేపర్ల పంపిణీ మార్చి 11న చేపడతాం

### అనంతపురం జిల్లా రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్



కడప, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల బ్యాలెట్ పేపర్ల పంపిణీ మార్చి 11న చేపడతామని అనంతపురం జిల్లా రిటర్నింగ్ అధికారి మరియు ఇంచార్జి జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ తెలిపారు. మంగళ వారం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పుట్టపర్తి, కడప,అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన డీఆర్వోలు మరియు నోడల్ ఆఫీసర్లతో శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై అనంతపురం జిల్లా రిటర్నింగ్ అధికారి మరియు ఇంచార్జి జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ వీసీ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కడప కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ వి సి హాల్ నుండి డిఆర్వో గంగాధర్ గౌడ్, బద్వేలు ఆర్డీవో వెంకట రమణ, డీఆర్డీఏ, డ్వామా, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, యాదుభూషన్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ లు రామ్ మోహన్, మురళి, సమాచార శాఖ ఎడి వేణుగోపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి శివా రెడ్డి వివిధ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా రిటర్నింగ్ అధికారి, కేతన్ గార్గ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాతో పాటు పుట్టపర్తి, కడప,అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాలకు బ్యాలెట్ పేపర్ల పంపిణీ అనంతపురం కలెక్టరేట్ నుండి మార్చి 11 నుండి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఐదు జిల్లాల నుండి సంబంధిత జిల్లా ఎన్నికల అధికారులచే అథారిటీ లెటర్లతో అధికారులను అనంతపురానికి పంపి బ్యాలెట్ పేపర్లను తగిన బందోబస్తుతో తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. ఆ తర్వాత ఆ బ్యాలెట్ పేపర్లను ఆయా జిల్లాల నుంచి పోలింగ్ కేంద్రాలకు పంపాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించి శాంతి భద్రతలు, బందోబస్తు ఏర్పాట్లను ఆయా జిల్లాల ఎన్నికల అధికారి, ఎస్పీలు కలిసి చేపట్టాల్సి ఉంటుందన్నారు.లిఎన్నికల నిర్వహణకు సంబంధించి మాన్ పవర్, ట్రైనింగ్,మెటీరియల్, బ్యాలెట్ పేపర్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, స్వీప్ ఆక్టివిటీ, బ్యాలెట్ బాక్సుల ప్రొక్యూర్మెంట్ ,ఎక్స్పెండీచర్ మానిటరింగ్, ఎలెక్టోరల్ రోల్స్, మైక్రో అబ్జర్వర్స్, వెబ్ కాస్టింగ్ తదితర కార్యక్రమాల నిర్వహణకు నోడల్ అధికారులను ఆయా జిల్లాలలో కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు కూడా వారే వారి వారి జిల్లాల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్స్ ల ప్రొక్యూర్మెంట్, ఇతర ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పనులన్నింటిని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు చేపట్టాలన్నారు.లిబహిరంగ సభలు, ర్యాలీలు, వాహనాలకు అనుమతి కొరకు జిల్లా కేంద్రంలో సింగల్ విండో సిస్టం ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకు ఆయా జిల్లాలకు సంబంధించి సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి అనుమతులు జారీ చేస్తారన్నారు. మండల, మున్సిపల్ స్థాయిలోఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఎంసిసి టీమ్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ వారీగా ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసుకోవడం తో పాటు వీడియో గ్రాఫర్ కూడా ఉండాలన్నారు. ఈ శాసన మండలి ఎన్నికలలో ప్రాధాన్యత క్రమాన్ని అనుసరించి ఓటింగ్ చేస్తారని, కనుక పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఏ విధంగా ఓటింగ్ చేయాలో మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించి స్వీప్ టీములకు ఓటింగు, మార్కింగ్ ,ఫోల్డింగ్ ఎలా చేయాలో వాటిపై శిక్షణ ఇవ్వాలన్నారు. తద్వారా కౌంటింగ్ లో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందన్నారు. మార్చి 3వ తేదీన మండల స్థాయిలో, మార్చ్, 6వ తేదీన గ్రామపంచాయతీ స్థాయిలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా ఆయా జిల్లాలలో కూడా ఏర్పాటు చేయాలన్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు ఓటర్ స్లిప్పులను ఈరోజు నుండి అనంతపురంలో పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ఇతర జిల్లాల వారు కూడా మార్చి 7వ తేదీలోపల ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ స్లిప్పులు సంబంధిత ఓటర్లకు మాత్రమే బూత్ లెవెల్ అధికారులు ఇచ్చి వారి నుండి సంతకం తీసుకునేలా తగు ఆదేశాలు జారీ చేయాలన్నారు. మార్చి 13వ తేదీ ఎన్నికలు పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను వారు ఏర్పాటుచేసుకున్న స్ట్రాంగ్ రూములలో భద్రపరచుకోవాలన్నారు. ఆ సమయంలో బ్యాలెట్ పేపర్ ఎకౌంటు, ప్రొసీడింగ్ ఆఫీసర్ డైరీ, ఇన్సిడెన్స్ రిపోర్ట్ తదితర అంశాలను పరిశీలించుకొని అక్కడ డిపాజిట్ చేసుకోవాలన్నారు. అనంతరం మార్చి 14వ తేదీన అనంతపురంలోని జేఎన్టీయూ లో రిసెప్షను మరియు కౌంటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్స్ లను తగిన బందోబస్తుతో ఇక్కడికి చేర్చాలన్నారు. ఆ వచ్చిన సిబ్బందికి కౌంటింగ్ పై మార్చ్ 15వ తేదీన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వారంతా 16వ తేదీ నాటి కౌంటింగ్‌లో పాల్గొంటార న్నారు. కౌంటింగ్ సెంటర్లో ఆరు జిల్లాలకు సంబంధించి ఆరు స్ట్రాంగ్ రూములు గ్రాడ్యుయేట్లకు, మూడు స్ట్రాంగ్ రూములు టీచర్లకు ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం డిఆర్ఓ గాయత్రీ దేవి మాట్లాడుతూ, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ కి సంబంధించి పోలింగ్ అధికారుల జాబితాను ఆయా జిల్లా ఎన్నికల అధికారి సంతకంతో అనంతపురం ఆర్వోకు పంపాలన్నారు. కడప కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డి.ఆర్.ఓ. గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు అన్ని తీసుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పి.వోలు ఏపివోలు, ఓ.పి.వోలను నియమించడం జరిగిందని వారికి మార్చ్ 1 వ తేదీన, 10వ తేదీన శిక్షణ నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే మైక్రో అబ్జర్వలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి, ఇంచార్జి జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ కు నివేదించారు. కడప కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు పీఆర్ ఎస్.ఈ. శ్రీనివాసులు రెడ్డి, డీసీవో సుభాషిణి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి జయ ప్రకాష్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ వెంకట సుబ్బయ్య, మైనారిటీ సంక్షేమ శాఖ అధి కారి వి. బ్రహ్మయ్య, ఆర్ అండ్ బి ఎస్ ఈ మాధవి పాల్గొన్నారు.

## ఘనంగా సైన్సు మేళా



పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః స్థానిక అయ్యప్పరెడ్డి కాలనీ, జడ్పీబాలికోన్నత పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్సు ప్రదర్శనను తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఆనందరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీవీ.రామన్ ముందు వరకూ సైన్సులో నోబెల్ బహుమతులు పాశ్చాత్యదేశాలకు చెందిన శాస్త్రవేత్తలకే దక్కేవి. కానీ రామన్ అచ్చమైన భారతీయునిగా ఈగడ్డపైనే చదువుకుని తలమని కరమైన పరి శోధనలు జరిపి సైన్సులో దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పి భారత్‌కు నోబెల్ సాధించిపెట్టారు. విద్యార్థులు తయారుచేసిన సైన్సు నమూనాలు, ప్రయోగాలు పరిశీలించారు 4వ తరగతి విద్యార్థి గౌతమ్ ప్రదర్శించిన ఊపిరి తిత్తుల పని విధానం నమూనాను, పదవతరగతి విద్యార్థినిలు ఖాద్రి, లక్ష్మీ ప్రసన్న ప్రదర్శిం చిన గుండె పనిచేసే విధానం నమూనాలు ఉప విద్యా శాఖాధి కారిని ఆకర్షించగా పై సైన్సు నమూనాల గురించి ప్రశ్నించి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. వారి సమాధానాలు పట్ల సంతప్తిని వ్యక్తం చేశారు. పై కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయమ్మ, సైన్సు ఉపాధ్యాయులు విజయ కుమారి, జానం సుజాత, శ్రీకళ, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉపాధ్యాయుడు ఆత్మహత్య



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త రెండు దశాబ్దాల పైబడి సర్వీసు ఉన్న ఓ ఉపాధ్యాయుడు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకొన్నాడు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలతో సతమతమై బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే పుల్లంపేటకు చెందిన సామ వెంకటేశ్వర్లు రాజంపేట మండలం ఎన్‌టిఆర్ కాలనిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. సోమవారం ఇంటినుంచి వచ్చిన వెంకటేశ్వర్లు కనిపించకుండా పోయారు. మంగళవారం ఉదయం హత్యరాల మడుగులో శవమై తేలాడు. హత్యరాల మడుగు ఒడ్డున నిందితునికి సంబంధించిన ఆనవాళ్లు ఉండడంతో పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి పోస్టుమార్టం నిమిత్తం రాజంపేటకు తరలించారు. ఉపాధ్యాయుని ఆత్మహత్యకు కారణం కొన్ని ఆర్థిక సమస్యలతో పాటు ఇంటిలో కలహాలు కూడా కారణమని పోలీసువర్గాలు తెలిపాయి.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

రామసముద్రం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



మండలంలోని మట్లవారిపల్లె ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్స వం నిర్వహించారు. ఉన్నత పాఠశాల పరిధి లోని 10 ప్రాథమిక, 2 ప్రాథమికో న్నత పాఠశాలలు కలిసి సుమారు 200 ప్రదర్శ నలను విద్యార్థులు ప్రదర్శించి నట్లు ప్రధాన ఉపాధ్యాయులు నందకుమార్ తెలిపారు. విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంపొందించి భావిశాస్త్రవేత్తలుగా ఎదిగే స్ఫూర్తి ఇలాంటి ప్రదర్శన ద్వారానే ప్రారంభమవుతుందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారిణి హేమలత ప్రదర్శనలు తిలకించి విద్యార్థుల ప్రతిభను ప్రసంశించారు. విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు చక్కటి సమాదానా లతో ఆకట్టుకొన్నారు. ఇందులో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. మట్లవారిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు సీనియర్స్ విభాగం, జూనియర్ విభా గంలో 7వ తరగతి చదువుతున్న యశ్వంత్ రాజుకు ప్రథమ బహుమతి, ప్రాథమి కోన్నత పాఠశాల ఆర్ కమతంపల్లె విద్యార్థులు గెలుపొందారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారయణప్ప, బాలాజి, మధు, రాజేష్, గౌడ్, ఆశాజ్యోతి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైన్స్ డే దినోత్సవం

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



పట్టణంలోని వైష్ణవి పాఠశాల నందు సివి రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న రోజు సందర్భంగా జాతీయ సైన్స్ డే దినోత్సవ కార్యక్రమను ప్రైవేట్ డాక్టర్ల అసోసి యేషన్ అధ్యక్షుడు ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎస్. కళ్యాణ చక్రవర్తి పర్యవేక్షణలో అట్టహాసంగా విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసులో కాంతికి సంబంధించిన ధర్మాలపై సివి రామన్ పరిశోధన మొట్టమొదటిసారిగా నిర్వహించారు. విద్యార్థులు చదువులో రాణించి పరిశోధన అధ్యాపకులు శాస్త్రవేత్త లు కావాలని తెలిపారు. కార్యక్రమం నందు పాఠశాల యాజమాన్యం రామకృష్ణ, కళ్యాణి మేడం ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గొప్ప శాస్త్ర వేత్తలుగా ఎదగాలి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినో త్సవం పురస్కరించుకొని సీవీ రామన్ జయంతి సందర్భంగా మంగళవారం ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టులో శాస్త్ర పరిజ్ఞానాన్ని విద్యార్థులు వెలికితీశారు. వీరిలో గొప్ప ప్రాజెక్టు చేసిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లా డుతూ విద్యార్థులు శాస్త్ర పరిజ్ఞానంలో అవగాహన కలిగి ఉండి గొప్ప శాస్త్రవేత్తలు గా ఎదగాలన్నారు. ఎంతో మంది సైంటిస్టులుగా ప్రపంచ వ్యాప్తం గా ఎన్నిటినో కొనుగొన్నారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు శివ శంకర్‌రెడ్డి, అఫీసా బేగం, విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిగ్రస్థులకు న్యూట్రీషన్ ఫుడ్ పంపిణీ

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ పేషెంట్లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో అశోక్‌రెడ్డి, లయన్ షేక్ మహ్మద్, లయన్ శ్యాంసుందర్‌రెడ్డి, కీర్తిరెడ్డి ఆర్థిక సౌజన్యంతో న్యూట్రీషన్ ఫుడ్ మంగళ వారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లె సీఐ వం ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ టీబీ పేషెంట్లు సరైన సమయంలో ఈ ఆహారం తీసుకోవడం వలన కోలుకోవడానికి అవకాశం ఉందన్నారు. వీరికి ఇంకా రెండు నెలల వరకు మంచి ఆహారం అందజేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమా లు చేయడానికి తమ వంతు సహాయం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యక్షులు హరిచంద్ర, వినోద్‌కుమార్, నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ వైజర్ బేగం శ్రీనివాస్‌రెడ్డి, సుభాషిని, డా.జీవన్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రీతి, అక్షర మరణాల వెనక వాస్తవాలను బయట పెట్టాలి

– కొవ్వొత్తుల ర్యాలీలో ప్రజా సంఘాల నేతలు

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



డాక్టర్ కోర్సు చదువుతున్న ప్రీతి ఇంజినీరింగ్ చదువుతున్న అక్షర మరణాల వెనక ఉన్న వాస్తవాలను బయట పెట్టా లని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం నుంచి నేతాజీ సర్కిల్ వరకు ప్రజా సంఘాల నేతలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో అభివృద్ధిలోకి రావాల్సిన ప్రీతి, అక్షర ప్రాణాలు తీసుకోవడం అందరినీ బాధ కలిగించిందన్నారు. ర్యాగింగ్ కు తట్టుకోలేక వారు ప్రాణాలు తీసుకోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో బంజారా సంఘం జాతీయ నాయకులు శంకర్ నాయక్, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్, చైతన్య, మహిళా సంఘం కన్వీనర్ ఝాన్సి, రాణి, పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డయ్య, గిరిజన సమైక్య నాయకులు విశ్వనాథ నాయక్, సావిత్రి పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై హాస్టల్ విద్యార్థులకు అవగాహన

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



అర్బన్ ప్రైమరీ హెల్త్ టీబీరోడ్ సెంటర్ ఆధ్వర్యంలో పట్టణంలోని బుడ్డాయపల్లె బిసి బాలికల హాస్టల్ నందు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబి రంలో హెల్త్ సెక్రటరీ రేణుక మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అలాగే చేతుల శుభ్రత, యుక్తవయస్సు బాలికలు తీసుకోవలసిన మెళుకువలను తెలిపారు.సొసైటి అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్స్, గంగాభవాని, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రవికుమార్‌ను పరామర్శించిన కిశోర్ కుమార్‌రెడ్డి

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



రెండు రోజులుగా బీపీతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ కార్యకర్త గాజుల రవికుమార్‌ను తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి , పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మంగళ వారం పరామర్శించారు. రవికుమార్ ఆరోగ్యంపై వైద్యులు పవన్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. బీపీ ఎక్కువ కావడం వల్లే దానికి వైద్యం చేస్తున్నా మన్నారు. డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలన్నారు.

## బినామి విఆర్‌ఏపై క్రిమినల్ కేసు నమోదుకు సిఫార్సు

–బాధితులు పిర్యాదుతో ఉన్నతాధికారులుకు నివేదిక

గాలివీడు.ఫిబ్రవరి28 ప్రభాతవార్త



బినామి విఆర్‌ఏపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశాలతో ఉన్నతాధికారులుకు నివేదికలు పంపినట్లు తహశీల్దార్ దైవాదీనం తెలిపారు. మండ లంలోని గోరాన్‌చెరువు, గాలివీడు గ్రామా ల పరిధిలో భూ పట్టాలు ఇస్తానని నమ్మబలికి అక్రమ వసూళ్లకు పాల్పడిని అవినీతి బినామి విఆర్‌ఏపై మంగళవారం తహశీల్దార్ సమక్షంలో బాధితుల పిర్యాదుతో నివేదిక లను తయారు చేసి జిల్లా అధికారులకు పంపినట్లు స్పష్టం చేశారు. ఇదిలా ఉండ గా సోమవారం స్పందన కార్యక్రమంలో బాధితులు ఇచ్చిన పిర్యాదుతో కలెక్టర్ గాలివీడు రెవెన్యూ సిబ్బం దిని మందలించగా రెండు రోజుల్లో బాధితులు సొమ్మును చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే కలెక్టర్ ఆదేశాలను అమలు చేయ డంలో అలసత్వం వహిస్తున్న స్తానిక రెవెన్యూ అధికారులు తీరుపై బాధితులు మండి పడుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి బినామి విఆర్ఏ నుంచి తమకు రావాల్సిన సొమ్మును వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులుకు బహుమతులు పంపిణీ

రామాపురం.ఫిబ్రవరి28 ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పుర ష్కరించుకుని మండలంలోని కొండా వాండ్ల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురష్క రించుకుని ఆ పాఠశాల ప్రధానో పాధ్యా యులు షామీర్ బాష మంగళవారం క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికేట్స్ అందజేశారు. విద్యార్థులు రంగోలి ఆర్ట్ డ్రాయింగ్స్‌తో పటాలు గీశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటరమణరాజు పాల్గొన్నారు.

## కౌలు వేలం పాడుకున్నా భూమి అప్పగించలేదని కలెక్టర్‌కు ఫిర్యాదు

చిన్నమండెం.ఫిబ్రవరి28 ప్రభాతవార్త

మండలంలోని దేవగుడిపల్లిలో మండెం లక్ష్మీనారయణ స్వామి దేవాలయా నికి సంబందించిన భూమలును వేలం పాటలో పాడుకుని అందుకు సంబందిం చిన కౌలు మొత్తం రూ.3వేలు చెల్లించినా భూమిని తనకు అప్పగించలేదని జల్లా వాండ్లపల్లికు చెందిన చింత శ్రీనివాసులు రెడ్డి సోమవారం స్పందన కార్యక్రమం లో కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్వామి భూములను మూడు సంవత్సరాలుకు ఒకసారి పంట సాగుకు వేలం వేస్తారు. ఈ క్రమంలో 2022 జులై తేదీన వేలం పాట జరిగింది. ఈ పాటలో రెండు సర్వే నంబర్‌లకు చెందిన 2.20 సెంట్ల భూమిని శ్రీనివాసులు రెడ్డి దక్కించుకున్నారుర. అయితే భూమిని క్రితంలో సాగు చేసుకుంటున్న వారి నుంచి అప్పగించక పోవడంతో తనకు న్యాయం చేయాలని పిర్యాదు చేశారు. ఇకనైనా తనకు న్యాయం చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరాడు.

## నారాయణ పాఠశాలలో సైన్స్ వేడుకలు

రాయచోటి టౌన్.ఫిబ్రవరి28 ప్రభాతవార్త



పట్టణంలోని నారాయణ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఎగ్జి బిషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య, కడప జిల్లాల నారాయణ పాఠశాలల ఏజీఎం చెన్నకేశవరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైటిస్టుగా ఎదగాలని తెలిపారు. సైన్స్ విశిష్టతను వివరించారు. విదా ర్యర్థులు వివిధ రకాల నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఖాదర్‌వలి, ఏఓ నరసింహులు, డీన్ యువరాజ్, వైస్ ప్రిన్సిపల్ సుగుణ వేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు పై కేసు నమోదు

కలకడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



మండల కేంద్రంలో మంగళవారం పోలీసుస్టేషన్‌లో ఎస్సై తిప్పే స్వామి విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఎర్రకోటపల్లె పంచాయతీ కోపూరువాండ్ల పల్లె దగ్గర పేకాట ఆడుతున్నారని సమా చారం తెలిసిన వెంటనే సిబ్బందితో వెళ్లి నలుగురు వ్యక్తులను జూదమాడుతూ పోలీసులకు పట్టుపడ్డారని వారి వద్ద నుంచి రూ.16,300 నగదు స్వాధీన పరుచుకుని నలుగురిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది శ్రీనివాసులు, కాంతారావు, ఖలీల్, మహబూబ్‌బాషా, రాజేంద్ర, గురవయ్యలు పాల్గొన్నారు.

## సైన్సుపట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం : జెవివి

వాల్మీకిపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



సమాజంలో పేరుకుపోయిన మూఢ నమ్మకాలను పూర్తిస్థాయిలో రూపు మాపి, ప్రజల్లో సైన్సు పట్ల అవగాహన కల్పిం చడమే జనవిజ్ఞానవేదిక లక్ష్యమని స్థానిక జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. మంగళవారం జన విజ్ఞానవేదిక ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కుని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సైన్సు పట్ల అవగాహన కల్పించడం తద్వారా ప్రజల జీవితాల్లో మూఢనమ్మకాలను పూర్తిస్థాయిలో రూపు మాపడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. నిరక్షరాస్యత నిర్మూలన, మద్యపాన నిషేదం, విద్య, వైద్యం పర్యావరణ పరిరక్షణ మహిళా సాధికారత సాధన వంటి లక్ష్యాలతో జనవిజ్ఞాన వేదిక పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరిం టెండెంట్ ఫైరోజా బేగం, వైద్యులు శ్రీలక్ష్మీ సిబ్బంది గోవిందమ్మ, రజిత, లావణ్య, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన జాతీయ సైన్సు సంబరాలు

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



పట్టణంలోని వీఎస్ఎన్ సిద్దార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆసియా ఖండంలో మొదటి నోబెల్ బహుమతి గ్రహీత చంద్ర శేఖర్ వెంకటరామన్ రామన్ ఎఫెక్టును పురస్కరించుకుని సైన్సు దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం విజ్ఞానమేళా నిర్వహించి విద్యార్థులకు వివిధ విజ్ఞానశాస్త్ర నమూనాలను ప్రద ర్శించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వకత్వ పోటీలను నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధి నేత్రి మాధవి మాట్లాడుతూ విద్యార్థులు సైన్సుపై మక్కువ పెంచుకొని గొప్ప శాస్త్రవేత్తలు కావాలని ఆకాంక్షించారు. మానవ ప్రగతికి సైన్సు అర్హత ఆవశ్యకమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కతిక కార్యక్రమాలను ప్రద ర్శించి ఆహ్వానితులను అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, బాబు రెడ్డి, సైన్సు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఏవీఆర్ పాఠశాలలో**

స్థానిక సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న ఏవీఆర్ పాఠశాలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గుప్తా హాస్పిటల్ అధినేత శ్రీనివాసగుప్తా పాల్గొని విద్యార్థులకు వివిధ రకాలుగా తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభ, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

వాల్మీకిపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



పోటీ పరీక్షల్లో రాణిస్తేనే విద్యార్థు లకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్తాని క ఎంఈఓ వెంకటరత్నం అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పీవీసీ ఉన్నత పాఠశాల ఆవరణలో సైన్సు దినో త్సవాన్ని పురస్కరించుకుని సైన్సు మేళా నిర్వహించారు. మండలంలోని చింత పర్తి, గండబోయినపల్లె, మంచూరు, జడ్పీ బాలికోన్నత పాఠశాలలో సైన్సు మేళా నిర్వహించారు ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. విద్యార్థులు చేసిన 63 సైన్సు ప్రయోగాలను ప్రదర్శించారు. ఇందులో విశేష ప్రతిభ చూపిన విద్యార్థులకు బహు మతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు అమర్నాథ్‌రెడ్డి, శ్రీదేవి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్, అరుణ, జిల్లా సైన్సు కోఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు వందశాతం అందాలి

వాల్మీకిపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



దర్జీల హక్కుల పరిరక్షణతో పాటు, ప్రభుత్వం నుంచి దర్జీలకు అందించా ల్సిన సంక్షేమ పథకాలు వందశాతం అర్హులకు అందేవిధంగా కలిసి పనిచేద్దా మని స్థానిక నేస్తం టైలర్ సేవాసంఘం నాయకులు ఈశ్వర పిలుపునిచ్చారు. మంగళవారం టైలర్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో దర్జీల ఆద్వ ర్యంలో ర్యాలీ నిర్వహించి గాంధీ సర్కిల్‌లోని మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఈసంఘం నాయకులు మాట్లాడుతూ దర్జీలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన రాయితీలతో పాటు సంక్షేమ పథకాలు అర్హులందరికి మనమంతా ఐక్యంగా ముందుకెళ్లాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో టైలర్సు సంఘం నాయకులు రామకష్ణ, రాము, అమీర్‌ఖాన్, గౌస్‌ఖాన్, బావజాన్, సుబ్రమణ్యం, లతీఫ్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవం

కేవి.పల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



మండలంలోని అన్ని పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్సు దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలోని అన్ని పాఠశాలల విద్యా ర్థులు వివిధ రకాల సైన్సు ప్రయోగాలను తయారుచేసి ప్రదర్శించి వివరించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు తమ నమూనాలను క్లస్టర్ ఉన్నత పాఠశాలకు తీసుకుని వచ్చి ప్రదర్శించారు. మండలంలోని మొత్తం 7 క్లస్టర్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన, వకత్వ పోటీలు నిర్వహించారు. ఎంఈఓ పి.రెడ్డి బాషా, చిన్నకమ్మపల్లె ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవంలో పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే విజ్ఞానశాస్త్ర పరిజ్ఞానం పెంచుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్త లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈప్రదర్శనలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈప్రదర్శనలో మండలంలోని క్లస్టర్ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు,

## నారాయణ పాఠశాలలో సైన్స్ డే



బద్వేలు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

స్థానిక తెలుగుగంగ కాలనీలో ఉండే నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవాని నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులకు సంబంధించి వివిధ నమూనాలను తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠ శాల ఏజీఎం రామమోహన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి భవిషత్తులో భారత దేశానికి ఉపయోగపడే ప్రాజెక్టులు తయారు చేసి సర్వతోముఖాభివృద్ధికి పాటు పడాలన్నారు. ప్రిన్సిపల్ కిశోర్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిఇక రంగంలో ప్రపం చంలో కెల్లా భారతదేశం అగ్రస్థానంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ ఇందిర, అకడమిక్ డీన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిని ్సపల్ రఘురామిరెడ్డి, పావని, రాధ, లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ దినోత్సవం

బద్వేలు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



పట్టణంలోని గాండ్ల వీధిలో ఉండే శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినో త్సవం నిర్వహించారు. విద్యా ర్థులు తయారుచేసిన పలు రకాల ప్రయోగాలను ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లా డుతూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహిం చామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన అనేక ప్రయోగాలను ప్రదర్శనగా ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కనువిందు కలిగేలా చేశారు. ఒక్కొక్క విద్యార్థి ప్రతిభ ఈ ప్రయోగాల ద్వారా తెలుస్తుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులలో పట్టుదల ఉంటే ఏదైనా సాధించ వచ్చనే సంకల్పంతో ముందుకెళ్ళాలని, అప్పుడే ఇలాంటి ప్రయోగాలు ఎన్నో చేసి ఉన్నత శిఖరాలకు చేరగలరన్నారు. ఇలాంటి కార్యక్రమాలు శ్రీ చైతన్య పాఠశా లలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం

మైదుకూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరు అయిన పనుల పురోగతి పైన సమీక్ష సమావేశం నిర్వహించబడునని ఎమ్మెల్యే పి.ఏ రమణారెడ్డి తెలిపారు. నేటి మధ్యాహ్నం 03:00 గంటలకు మైదుకూరు ఎంపీ డీవో కార్యాలయం నందు ఎమ్మెల్యే శ్రీ రఘురామి రెడ్డి అధ్యక్షతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరు అయిన పనుల పురో గతి పైన సమీక్ష సమావేశం నిర్వహించబడును. కావున నియోజకవర్గ పరిధి లోని వైఎస్ఆర్సీపీ నాయకులు, పురపాలక అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ, గడపగడప కార్యక్రమం పూర్తయిన సచివాలయ, పంచాయతీ పరిధిలోని ఎంపీటీసీ,సర్పంచ్ లు, పంచాయతీ రాజ్ శాఖ,గ్రామీణ నీటి సరఫరా అధికారులు పాల్గొనవలసినదిగా కోరారు.

## శ్రీచైతన్యలో జాతీయ సైన్స్ దినోత్సవం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



పట్టణంలోని బుగ్గవంక ప్రాజెక్టు రోడ్డులో వెలసిన శ్రీచైతన్య పాఠశాలలో బ్రాంచ్-5లోజాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చే సిన పాఠశాల ఏజీఎం రమణయ్య విజ్ఞాన శాస్త్రం యొక్క గొప్పదనం ప్రముఖ శాస్త్రవేత్తలు అయిన సీవీ రామన్, న్యూటన్ మరియు అరిస్టాటిల్ గురించి చక్కగా తెలియజేశారు. విజ్ఞాన సదస్సులు, యాత్రలు, సైన్స్ క్లబ్‌లు ఏర్పాటు చేసి విద్య పట్ల ఆసక్తి కలిగించేలా చేయాలని ఏజీఎం రమణయ్య చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్, ప్రిన్సిపల్ రాధా కృష్ణ, డీన్ రాజానాయక్, సివిల్స్ ఇన్‌ఛార్జి విజయ్, ఉపాధ్యాయులు అందరూ పాల్గొని సైన్స్ దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## బద్వేలులో ఘనంగా సైన్స్ డే

విద్యార్థులు కష్టపడి చదివినపుడే ఉత్తమ ఫలితాలు

- రత్నం ఇంఎం స్కూల్ కరస్పాండెంట్ తలారి రత్నం



రత్నం పాఠశాలలో సైన్స్ డే ప్రయోగాలను పరిశీలిస్తున్న దృశ్యం, భాష్యం పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన పరికరాలు.

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని బద్వేలు పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ వెనుక వైపున మహబూబ్ నగర్ వీధిలో ఉండే రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ తలారి రత్నం ఆధ్వర్యంలో సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆవోపా కమిటీ మెంబర్ చాటకొండు నాగేశ్వరరావు, రత్నం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం మా ట్లాడుతూ నోబెల్ బహుమతి పొంది భారతరత్న బిరుదు పొందిన ఈ రోజున ఆయన గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకా రణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్యతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**భాష్యం పాఠశాలలో సైన్స్ డే :** పట్టణంలోని మైదుకూరు రోడ్‌లో ఉండే భాష్యం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నందు మంగళవారం జాతీయ సైన్స్ దేను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను, పరిక రాలను తయారుచేసి ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల కరసా ్పండెంట్ కుం చాల వెంకట సుబ్బారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కుంచాల సౌమ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన సైన్స్ డేగా జరుపుకోవడం జరుగుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసిఫ్ బాష, ఉపా ధ్యాయులు జయసుబ్బారెడ్డి, రంగయ్య, నారాయణ, ప్రసన్న కుమార్, లక్ష్మీదేవి, కస్తూరి, భవాని, గౌరి, రాణి, చంద్రకళ, వెంకటసుబ్బమ్మ, నారాయణమ్మతో పా టు విద్యార్థులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జ్యోతిర్లింగాల సందర్శనం

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మోడంపల్లి ఓం శాంతి కేంద్రం నందు 25 నుండి 28 వరకు మోక్ష గుండం వీధి ఓం శాంతి భవన్ వారి ఆ ధ్వర్యంలో నిర్వహిస్తున్న ద్వాదశ జ్యోతి ర్లింగ సందర్శనం మంగళవారం ముగి సింది. మంగళవారం ద్వాదశ జ్యోతిర్లింగ సందర్శనం నిర్వహించడంతో పాటూ సాయంత్రం స్వర్గం సందర్శనం నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్ష గుండం వీధి ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బి కె పావని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన పెంపొందించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్రహ్మ కుమారీలు ఆరతి, జయంతి, జ్యోతి, రామకృష్ణ శివకుమార్ పాల్గొన్నారు.

## భారత సైన్యంలో ఉద్యోగ అవకాశాలలు

జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జెసిఓ)లకు నూతన రిక్రూట్‌మెంట్

మార్చి 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు

మూడ దశల్లో నియామక పక్రియ

కడప, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఇండియన్ ఆర్మీలో జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్, ఇతర ర్యాంక్‌లు, అగ్ని వీరుల కొరుకు గుంటూరు ఆర్మీ రిక్రూట్మెంట్ బోర్డ్ అధికారులు తెలియజేశారు. సవరించిన రిక్రూట్‌మెంట్ విధానం ప్రకారం, రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ముందు కం ప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (సిఇఇ) నిర్వహించనున్నారు.

**మూడు దశల్లో రిక్రూట్‌మెంట్**

మొదటి దశలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఇక్కడ అభ్యర్థులు వారి వయ స్సు, విద్యార్హత, శారీరక ప్రమాణాలు, ఇతర అర్హత ప్రకారం దరఖాస్తు చేసుకో వచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ కి అర్హులు. రెండవ దశలో... షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులను సంబంధిత ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం నిర్ణయించిన ప్రదేశం లో రిక్రూట్‌మెంట్ ర్యాలీకి పిలుస్తామన్నారు. అక్కడ వారికి ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్ (శారీరక కొలతలు) టెస్ట్‌లు నిర్వహిస్తామన్నారు.. మూడో దశలో మొదటి, రెండవ దశలో ఎంపికైన అభ్యర్థులకు చివరిగా మూడో దశలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. సైన్యంలో చేరేందుకు నిరుద్యోగ యువకులు www.joinindianarmy.nic.in ఈ యొక్క వెబ్‌సైట్ నందు తమ వివరా లను నమోదు చేసుకొని చేసుకోవాలి. మరిన్ని వివరాలకు సెల్ : 7996157222 ను సంప్రదించగలరు.

## సేవా కార్యక్రమాలకు ప్రతీకగా ఆర్యవైశ్య మహిళా మండలి

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 28

ప్రభాతవార్త :



ఆర్యవైశ్య మహిళా మండలి కమిటీ ఆధ్వర్యంలో గత అనేక సంవత్స రాలుగా బద్వేలు ప్రాంతంలో అమ్మవారిశాల అభివృద్ధితో పాటు అమ్మవారికి అవసరమైన వెండి సామాగ్రితో పాటు అనేక రకాలుగా దాతల సహకారంతో ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలకు ప్రతీకగా ఆర్యవైశ్య మహిళా మండలి కమిటీ నిలిచారు. ఆర్యవైశ్య మహిళా మండలి కమిటీ వార్షికోత్సవం సందర్భంగా ఆర్య వైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా జనరల్ సెక్రటరి దేవతి లలితల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పెంచలకోనకు విహారయాత్రగా పలువురు మహిళలు బయల్దేరి వెళ్ళా రు. ఈ సందర్భంగా మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మాట్లాడుతూ ఆర్యవైశ్య దాతల సహకారంతో అమ్మవారికి అవసరమైన బంగారు, వెండి సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికి అనేక సంవత్సరాలుగా తమ కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, రాబోవు రోజులలో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టే విధంగా తమ ఆర్యవైశ్య మహిళా మండలి కమిటీ సభ్యులు కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బుతి శ్రీదేవి, జూటూరు కళ్యాణి, ఓలేటి పద్మలత, బచ్చు నాగలక్ష్మీ, దొంతంశెట్టి శిరీష, పేర్ల కళ్యాణి, గొంట్లా కుమారి, వందవాశి ధనమ్మ, దర్శి నాగలక్ష్మి, కొండపల్లి లక్ష్మీకాంతమ్మ, వల్లంకొండు శారద, గంగిశెట్టి ధనలక్ష్మీ, తులసి వరలక్ష్మీతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ నేత్రాలయం ద్వారా కంటి పరీక్షలు

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని పగ డాల పల్లె నందు రమేష్ ఆధ్వర్యంలో శం కర నేత్రాలయం ద్వారా కంటివైద్య పరీక్షల ను నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రైల్వే కోడూరు పట్టణంలో గత కొన్ని నెల లుగా శంకర నేత్రాలయం ద్వారా పరీక్ష లు చేసి ఆపరే షన్ అవసరమైనవారికి చెన్నైలోని నేత్రాలయం ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. కంటికి సంబంధించిన వైద్యసేవలను శంకర్ నేత్రాలయం ద్వారా సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్ పోయినది**

మా తల్లిగారైన బి. రాజమ్మ పేరు మీద ఉన్న 5175 నెంబరు గల రిజిస్ట్రేషన్ షాద్‌నగర్ (SRO) ఒరిజినల్ డాక్యుమెం ట్ 25.02.2023 తేది రాత్రి 9.45 గంటలకు చెన్నూరు నుంచి హైదరాబాదు కు బస్సులో వెళ్తుండగా పోయినది. దొరి కిన వారు డి. సోనియా రూప్ చంద్ అనే నాకు అంద జేయగలరు. సెల్ : 9963662472 సంప్రదించగలరు.

## లింగ వివక్షత చూపితే శిక్షార్హులు : ఆర్‌డిఓ

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



లింగ వివక్షత చూపడం చట్టప్రకారం శిక్షార్హులని ఆర్డీఓ ఎంఎస్.మురళి పేర్కొన్నారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో లింగ వివక్ష పరీక్షల నిషేదిత చట్టంపై సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రతి ఇద్దరు సభ్యులు నెలలో రెండు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేపడితే నివేధికలు పంపాలన్నారు. ప్రతి మండలంలో మహిళా సమాఖ్యలతో నెలలో రెండుసార్లు సమావేశం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ లక్ష్మి, ఐసిడిఎస్, స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సజనాత్మకతను పెంచాలి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



విద్యార్థుల్లో సజనాత్మకతను పెంచాలని మదనపల్లె ఆర్డీవో మురళీ తెలిపారు. మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని ఇంటర్నే షనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ దినోత్సవంను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీఓ మురళీ మాట్లాడుతూ సర్.సివి. రామన్ పరిశోధించిన రామన్ ఎఫెక్ట్‌ను ప్రపంచానికి చాటిన ఫిబ్రవరి 28ని జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకోవడం అనవాయితీ అన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థి దశ నుంచి పరిశోధనల రంగం వైపు తీసుకెళ్లాడానికి సైన్స్ ఫేర్‌లు ఉపయోగకరంగా వుంటాయన్నారు. విద్యార్థుల చేత నమూనాలు చేయిం చిన ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. అనంతరం విశాంత్ర బిటి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సభాపతి, ఢిల్లీపబ్లిక్ స్కూల్ ఛైర్‌పర్సన్లు అమృత, శ్రీదేవితో కలిసి విద్యార్థులు తయారు చేసిన ప్రతి నమూనాను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డైరక్టర్ సయ్యద్‌అహ్మద్, ప్రిన్సిపాల్ షహనాజ్‌ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**భాష్యం విద్యాసంస్థలో......**

భాష్యం పబ్లిక్ స్కూల్‌లో ముఖ్యఅతిథి డాక్టర్ సతీష్ విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థుల్లోని సృజనాత్మక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జ్ఞానాంభిక కళాశాలలో.....**

జ్ఞానాంభిక కళాశాలలో కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్, బిటి కళాశాల విశాంత్ర ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జునలు మాట్లాడుతూ విద్యార్థులు సర్.సివి.రామన్‌ను ఆదర్శంగా తీసుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సైన్‌ఫేర్‌లతో విద్యార్థులకు సైన్సు పట్ల మక్కు వ ఏర్పడిందన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చికెన్ వ్యాపారిపై దాడి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

చికెన్ వ్యాపారిపై సహచర వ్యాపారులు మూకుమ్మడిగా దాడి చేశారు. పట్టణం లోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన అబ్దుల్లా(38) స్థానిక రామారావుకాలనీలో చికెన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. అయితే మిగతా వ్యాపారులు కన్నా తక్కువ ధరకు చికెన్ విక్రయిస్తూ తమ వ్యాపారానికి గండి కొడుతున్నాడని ఆగ్రహించిన సహచర వ్యాపారులు భరత్‌రెడ్డి, భాస్కర్, వెంకటరెడ్డితో పాటు మరి కొందరు కలసి మంగళవారం దౌర్జన్యంగా దుకాణంలోకి ప్రవేశించి అబ్దుల్లాతో గొడవ పెట్టుకొని మూకుమ్మడిగా దాడి చేశారు. కాగా గాయపడిన అతన్ని స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే తాను తక్కువ ధరకు విక్రయిస్తున్నానని సహచర వ్యాపారులు తనపై కక్షకట్టి దాడి చేయడంతో పాటు దుకాణాన్ని ధ్వంసం చేశారంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ పట్టణ పోలీసులు చెప్పారు.

## మల్లికార్జున్ ఖర్గేని కలిసిన విజయ సుశీల్‌కుమార్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిమండలం విజయ సుశీల్ కుమార్ మంగళవారం జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేని కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యు న్నతి కోసం అందరూ కృషి చేయాలని సూచించారన్నారు. మన రాష్ట్ర సమస్యల గురించి వివరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడం రాహుల్ గాంధీ ఆకాంక్ష అని తెలిపారు.

## ప్రపంచ టైలర్ల దినోత్సవం

రామసముద్రం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



మండలంలో ప్రపంచ టైలర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని చెంబకూరు వివిధ గ్రామాలలోని టైలర్లు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి చెక్‌పోస్టు కూడలిలో బాణ సంచాపేల్చి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో టైలర్లకు కమ్యూనిటి భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టైలర్లు వాసు, కరీం, బాబు, మురళి, రమేష్, మునిరత్నం, జనా, నూరుల్లా, రమణ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం మదనపల్లెలో చోటు చేసుకొంది. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కర్నాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన ఛాయ(36) 13ఏళ్ళ క్రితం నాగేంద్రను వివాహం చేసుకొంది. ఈ దంపతులకు సాయినీలేష్ కుమారుడు ఉన్నారు. నాగేంద్ర వ్యాపారం చేస్తుండగా ఛాయా ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నది. ఇదిలా ఉండగా ఛాయ సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు నాగేంద్ర కుటుంబసభ్యులకు సమాచారం అందిం చారు. రాత్రి 11గంటల సమయంలో ఆమె ఫ్యానుకు ఉరివేసుకొని ఉండటం గమనించిన నాగేంద్ర ఆమెను బెంగుళూర సెయిన్‌జాన్స్ ఆసుపత్రికు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడంతో తిరిగి మృతదేహాన్ని మదనపల్లెకు తీసుకొచ్చారు. విషయం తెలుసుకొన్న ఛాయా కుటుంబ సభ్యులు అల్లుడే హత్య చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. విషయం తెలుసుకొన్న తాలూకా ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహం జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సైన్స్ పరిజ్ఞానమే ప్రతి విద్యార్థికి దిక్సూచి

### – ఎంఈవో త్యాగరాజు

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

నేటి ఆధునిక సమాజంలో ప్రతి విద్యార్థికి సైన్స్ పరిజ్ఞానం దిక్సూచి లాంటిదని ఎంఈవో త్యాగరాజు కొనియాడారు. మంగళవారం ఆయన మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్ డే అవగాహన సదస్సును ప్రారంభించి విద్యార్థులు తమ పరిధిలో చేపట్టిన సైన్స్ విజ్ఞాన ప్రయోగాలను వీక్షించి వారి ప్రతిభను కొనియాడారు. రాబోయే రోజుల్లో సైన్స్ పరిజ్ఞానమే విద్యార్థి మేధాశక్తిపై ఆధారపడి ఉంటుందని దీనిపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

## భాష్యం స్కూల్లో సైన్స్ దినోత్సవం

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



కడప నగరంలో ఉన్న భాష్యం విద్యాసంస్థలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాస్యం జోనల్ ఇన్‌ఛార్జి పి.రామకృష్ణారెడ్డి ప్రముఖ గైనకాలజిస్ట్ సందా సౌజన్య పాల్గొన్నారు. ప్రాజెక్టు లను అన్నింటినీ సందర్శించి వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌ఛార్జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సీవీ రామన్ జ్ఞాపకార్థం తమ పాఠశాలలో విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శించడం ఆనవాయితీ అని తెలిపారు. ప్రముఖ గైనకాలజిస్ట్ సందా సౌజన్య మాట్లాడుతూ విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన అమోఘమని 69 వారి ప్రతిభను ప్రదర్శించిన యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల నైపుణ్యాలను ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజయవంతం అయ్యారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థుల బట్టీ విధానాన్ని అవలంబిస్తున్నారని వాటికి స్వస్తి చెప్పే విధానంలో విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపా ధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విందులో పాల్గొన్న సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



పట్టణంలోని మాసాపేట మునెప్ప గారిపల్లెలో మేస్త్రి లక్కెంరెడ్డి ప్రసాద్ ఇచ్చిన విందులో మంగళవారం టీటీడీ పాలక మండలి సభ్యులు, రాయచోటి తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. అనంతరం రెడ్డి బాబు, గిరి సతీష్, ఆది, గౌతం, రోహిత్, మనోహర్, విజయ్‌కుమార్, ఉదయ్ కుమార్ కుటుంబ సభ్యులు ఇచ్చిన బోనాల విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, మన్నూరు రాజశేఖర్, కేసీ ప్రసాద్, ముత్తుకూరు రఫీ, వాకా వాసు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

కమలాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణంలోని వెన్నెల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 2వ రోజు వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరైన స్థానిక హోమియో వైద్యులు షాకీర్ హుసేన్ విద్యార్థులను పలు ప్రశలు వేసి వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రయత్నం చేశారు. సాయంత్రం ఎంఈవో జాఫర్ సాదిక్ హాజరై వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సూర్య హైస్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి సందర్శించారు. చిన్న పిల్లల్లో విద్యార్థి దశ నుంచే సృజనాత్మక ఆలోచనలను వెలికి తీయడానికి సైన్స్ ఫేర్‌లు ఉపయోగపడతాయని ఎంఈవో జాఫర్ సాదిక్ అన్నారు. సోమ, మంగళవారాల్లో పట్టణంలోని వెన్నెల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు పిల్లతో పలు విఝయాలపై విజ్ఞాన ప్రదర్శనలు చేశారు. ఎంఈవో పిల్లలు చేసిన ప్రదర్శనలు తిలకించి వారిని అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుల ధ్రువీకరణ పత్రంపై అధికారులు విచారణ

### లోకాయుక్తలో ఫిర్యాదు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లెలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న అరుణకుమారి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రంలో విధుల్లో చేరారని ఓ వ్యక్తి లోకాయుక్తకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఐసీడీఎస్ కార్యాలయంలో ఆర్డీవో రంగస్వామి ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణలతో ఏర్పాటు చేసిన కమిటీ ఎదుట పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు నాగేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి అరుణ కుమారి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం లో చేరిందని ఈ మేరకు నాగేశ్వర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుకు కలెక్టర్ కమిటీని ఏర్పాటు చేశారని ఈ కమిటీ ద్వారా పరిశీలిస్తున్నట్లు ఆర్డీవో రంగస్వామి తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదులో ఉన్న అంశాలను పరిగణలోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలిస్తుండగా మధ్యలోనే ఫిర్యాదుదారుడు అధికారులు సరిగా విచారణ చేయలేదని ఏవైనా ఉంటే నేను పైఅధికారులకు తెలుపుకుంటానని వెళ్లిపోయాడు. అనంతరం పీడీ ధనలక్ష్మి మాట్లాడుతూ అరుణకుమారి కుల ధ్రువీకరణ పత్రంలో బీసీ బి కులానికి చెందినదని 2007లో విధుల్లో చేరిందని వారు రికార్డులో మాత్రం బీసీ కులానికి చెందినట్లు ఉందని అధికారులు తెలిపారు. ఆమె కుల ధ్రువీకరణ పత్రంలో నోటిఫికేషన్‌లో చూసి ఉన్నతాధి కారుల దృష్టికి నివేదికలు పంపుతామని ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో సీడీపీవో పద్మావతి, డిప్యూటీ తహసీల్దారు నరసింహులు, ఎస్సై వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి రామరాజు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినిలు ఎంత ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించినట్లు తెలిపారు వివిధ రకాల ప్రాజెక్టులలో ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి బహుమతులు అందజేశామన్నారు కార్యక్రమంలో డైరెక్టర్లు సి నాగూర్ బి రవీంద్రారెడ్డి కో-డైరెక్టర్లు సి శైలుష అక్కడ మీకు అడ్వైజర్ డాక్టర్ కే ఉమాకాంతంలు పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వివిధ విభాగ అధిపతులు ప్రకాష్ రావు అయ్యవారయ్య విజయలక్ష్మి విజయమ్మ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపివి దిగజారుడు రాజకీయాలు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



పొద్దుటూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డికు చెందిన టిడిపి కౌన్సిలర్ అమాయకుడైన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి రమణయ్యకు మోసం చేయడమే కాకుండా ఫోర్జరీ కేసు నమోదు చేసి జిల్లాలో టిడిపి నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మండిపడ్డారు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక వార్డును గెలిపించుకోలేని ప్రవీణ్ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి ఇన్చార్జి ప్రవీణ్‌కు తెలియకుండా టిడిపి కౌన్సిలర్ మోసం చేస్తుందా అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పోటీ చేయాలని ఆయన కోరారు. ప్రవీణ్ కె టికెట్టు కేటాయించాలని తాను పూజలు యాగాలు చేస్తానన్నారు. ఇప్పటికైనా ప్రజాసేవ చేసేందుకు ముందుగా బోగాల లక్ష్మినారాయణమ్మ చేతిలో మోసపోయిన డ్వాక్రా మహిళలకు 34 లక్షలు చెల్లించి వారి అభిమానం పొందాలని, ప్రజలకు మంచి సేవా కార్యక్రమాలు చేసి నిబద్ధతగల రాజకీయ నాయకుడిగా ఎదగాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో రెండవ వార్డు వైసీపీ యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి, హనీఫ్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### – గుండె నిపుణులు డా.నవీద్ అహ్మద్

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అభిరుచి పెంచుకోవాలని, అప్పుడే ఉన్నత శిఖరాలకు సునాయాసంగా చేరుకోవచ్చని శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ హృద్రోగ నిపుణులు డా.ఎం.డి.నవీద్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ ప్రాజెక్టులను తిలకించారు. ఈ సందర్భంగా డా.నవీద్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు నోబెల్ పురస్కార గ్రహీత సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఉన్నతాశయాలు కలిగి సర్వతోముఖాభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. అనంతరం క్విజ్, డ్రాయింగ్, వకృత్వ, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉత్తమ సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులకు పతకాలు, బహుమతులు బహూకరించారు. కార్యక్రమంలో ఎస్.కె.ల్యాబ్ అధినేత కుతుబుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.పుష్పలత, పాఠశాల కమిటీ ఛైర్మన్ చాంద్‌బాషా, ఉపాధ్యాయులు ఇలియాస్‌బాషా, సాజిద్, కలీముల్లా, ఖాదర్‌బాషా, అయూబ్, ఖాజా మైనుద్దీన్, మహబూబ్‌బాషా, ఖుష్నూర్, ఎఫ్ఎం కరీముల్లా, ఖాజాపీర్, జుబేర్, వాజిద్ పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు జన విజ్ఞాన వేదిక జెండాను ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక 1988 ఫిబ్రవరి 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవం రోజున శాస్త్ర విజ్ఞాన ప్రాచర సంస్థగా ఆవిర్భవించిందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ తెలిపారు. ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, దేశ స్వావలంబన కోసం సైన్స్ అనే లక్ష్యాల కోసం పని చేస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని రంగాల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు విద్య, వైద్య, సాంస్కృతిక, సాహిత్యం, కళలు, స్వావలంభన, దేశభక్తి, నిరక్షరా స్యత నిర్మూలన, మూఢనమ్మకాల నిర్మూలన, మద్యపాన నిషేదం వంటి అనేక అంశాలపై కార్యక్రమాలు రూపొందించుకొని పని చేసినందుకు 2005లో భారత ప్రభుత్వం విశిష్ట సైన్స్ సేవలందించిన సంస్థగా జన విజ్ఞాన వేదికకు అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సరస్వతి, జిల్లా కమిటీ రామాంజనేయరెడ్డి, సిటీ అధ్యక్షులు అబ్బాస్, వల్లీ, సిటీ ఉపాధ్యక్షులు రాయల్ కరీముల్లా, కామేశ్వరమ్మ, జగదీష్, మధుసూదన్, ప్రకాష్, సువర్ణలత, శ్రీనివాస రాజు, చంద్రకళ, సత్యనారాయణ, గోవిందు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో నేషనల్ సైన్స్ డే

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే జరుపుకోవడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28వ తేదీ భారతీయ భౌతిక శాస్త్రవేత్త డా.సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్స్‌లో భాగంగా నిర్వహించిన పరిశోదనకు గుర్తుగా భారత ప్రభుత్వం ఈ రోజును నేషనల్ సైన్స్ డేగా ప్రకటించిందన్నారు. ఆయన సైన్స్ రంగంలో చేసిన పరిశోధనలకు 1930లో నోబెల్ బహుమతిని కూడా ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని మన కళాశాలలో జరుపుకోవడం గర్వకారణమన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, డీన్ (ఆర్‌అండ్ ఆర్) డా.సుఖేష్ మాట్లాడుతూ విద్యార్థులు వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి సైన్స్ పట్ల దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలక్యుషన్, ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించినట్లు, ఎలక్యూషన్‌లో ఎల్ఎన్ కృష్ణ చైతన్య, రిత్యాకళ్యాణి, ఎన్.పవన్‌కుమార్, ఎస్సే రైటింగ్‌లో వినయ ప్రతిక, ధరణి, నాగలక్ష్మికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఛైర్మన్ బసిరెడ్డి, రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతాం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి కార్మికులకు మేలు చేస్తున్నారని వైఎస్ఆర్ టీయూసీ జిల్లా అధ్యక్షులు మల్లూరు జాషువా, నగర అధ్యక్షులు, ఏ-1 అంబులెన్స్ ఎన్.నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తామని చెప్పారు. కార్మికుల రుణం తీర్చుకుంటామన్నారు. కార్మికులకు ఉప యోగపడే కార్యక్రమాలు చేపడతామన్నారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో వైకాపా నాయకులు శాంసన్ ఉన్నారు.

## జగన్ పాలనలో అన్ని విధాలుగా రాష్ట్రం అభివృద్ధి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఉపయోగపడే కార్య క్రమాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్‌సీపీ సేవాదళ్ విభాగం జిల్లా అధ్యక్షులు అమర్ నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కొని యాడారు. మంగళవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా సేవాదళ్ విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అంజాద్ బాషా, ఎంపీ వైఎస్.అవినాస్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, కడప మేయర్ కె.సురేష్‌బాబుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నిర్దేశించిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటానని చెప్పారు. పార్టీ కోసం పాటుపడతానని కూడా పేర్కొన్నారు.

## ప్రొద్దుటూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని నడింపల్లె యస్ బి ఎం స్కూల్ దగ్గర నుండి టీడీపీ ఇంఛార్జి జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరన్నారు. ఇలాంటి పరిస్థితులలో టీడీపీని ఆశీర్వదించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవడం ఒక్కటే మార్గమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ముల్లా అలీబేగ్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ టిడిపి వార్డు ఇన్చార్యులు సింగనమల బాబయ్య కదిరి బాబయ్య మేల బాబయ్య నడింపల్లి దస్తగిరి మెరువ మూర్తి పెన్నా నగర్ మజీద్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాజీపేటలో దర్జీల దినోత్సవం

ఖాజీపేట ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



జర్మనీ దేశానికి చెందిన విలియమ్స్ హౌ అనే శాస్త్రవేత్త కుట్టు మిషన్లను కనుగొన్నారు. ఆయన ఫిబ్రవరి 28న జన్మించారు. ఆయన జన్మదినాన్ని టైలర్స్ డేగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా స్థానిక అంబేద్కర్ కూడలి నుండి బస్టాండ్ వరకు టైలరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు ర్యాలీ నిర్వహించి, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి, కేకులు కట్ చేసి నిర్వహించారు ఈ సందర్భంగా టైలరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రెడీమేడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్‌కు గిరాకీ తగ్గిందని పరిస్థితి దయనీయంగా మారిందని దర్జీలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, కుట్టుమిషన్‌లకు ఉచిత కరెంటు అందించాలని కోరుతున్నారు వారి జీవితాలకు టైలరింగ్ ఆధారంగా మారిందని ఇప్పటికి అద్దె ఇళ్లల్లో గడుపుతున్నామని పూటకు ఐదు వేళ్ళ నోట్లోకి వెళ్తున్న జీవితానికి భద్రత మాత్రం శూన్యం .ఆరోగ్య సమస్యలు సైతం వెంటాడుతుండటం కంటిచూపు దెబ్బతినడంతో భవిష్యత్తు అంధకారంగా మారుతోందని భయపడుతున్నారు ప్రభుత్వం చొరవ తీసుకొని తగిన న్యాయం చేయాలని దర్జీలు కోరారు. కార్యక్రమంలో ఖాజీపేట టైలరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆల్ఫోన్స్ లిగోరి హైస్కూలులో సైన్స్ దినోత్సవం

మైదుకూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని బద్వేల్ రోడ్డులో గల సెయిం ట్ అల్ఫోన్స్ లిగోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు లిగోరి స్కూల్ కరస్పాండెంట్ ఎస్.ఎం.పి.భాష ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జాతీయ సైన్స్‌లో భాగంగా విద్యార్థుల ప్రదర్శనలో విద్యార్థులు తమ ఆలోచన పరంగా కొత్త దైన రీతిలో ప్రదర్శించడం జరిగిందని భాషా అన్నారు. ఈ సందర్భంగా స్కూలు కరస్పాండెంట్ భాష మాట్లాడుతూ భూ గర్భ జలం నుండి అంతరిక్షం వరకు ప్రతిది సైన్స్ తో ముడిపడి ఉంటుందని ప్రతి సైన్స్ పరిశోధనలో ఎన్నో అద్భుతాలు వెలికి తీయబడుతున్నాయని వెలికి తీసే కొద్ది ఎన్నో అద్భుతాలు కనబడుతున్నాయని ఆలోచించి చేసే ప్రతి పనిలో సైన్స్ దాగి ఉందని ప్రజ్ఞతో వాటిని వెతకాలని విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇవ్వడం జరిగిందన్నారు.

## డివిజన్ ఇన్‌ఛార్జిల సమావేశం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



జిల్లా తెదేపా కార్యాలయంలో మంగళ వారం కడప నియోజకవర్గ క్లస్టర్ డివిజన్ ఇన్‌ఛార్జిలతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కడప పార్లమెంటు సమన్వయ కర్త డా.బచ్చలపుల్లయ్య, నియోజకవర్గ సమన్వయకర్తలు నజీర్ అహ్మద్, మాజీ జడ్పీ ఛైర్మన్ బాపిరాజులు సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రాడ్యుయేట్ ఎన్ని కల్లో వ్యవహరించాల్సి న అంశాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్య నిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, బెస్త సాధికార కమిటీ కన్వీనర్ రాంప్రసాద్, జిలానీ బాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, డివిజన్ ఇన్‌ఛార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



మా భూమిపై మాకు సర్వహక్కులు ఉన్నాయని కొంత మంది భూ ఆక్రమణకు పాల్పడుతున్నారని రెవెన్యూ అధికారులు వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఎ.మహేశ్వర్ తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పెండ్లిమర్రి మండలం ఎం.కొత్తపేటకు చెందిన నాకు మాచనూరు గ్రామ పొలంలో 678/1 సర్వే నెంబర్‌లో 1.75 ఎకరాలు భూమి ఉందని తెలిపారు. 193లో తమ పేరుతో రిజిష్టర్ అయిందని అంతకు మునుపు నుంచి మా తండ్రి, తాతల నుంచి మా అనుభవంలోనే ఉందని తెలిపారు. ఆ భూమ్మీదనే ట్రాక్టర్ లోను కూడా తీసుకున్నారు. అదే సర్వే నెంబర్లులో 24 ఎసెంట్లు కలిగి ఉన్న ఆవుల రామ సుబ్బన్న, ఆయన కుమారుడు సుబ్బరాయుడు తమ భూమిని ఆక్రమించుకొని 24 సెంట్లను రెండు ఎకరాల నాలుగు సెంట్లుగా మార్చుకొని ఇతరులకు అమ్ముకున్నారని వారు మరికొరికి అమ్ముకొని వవారంతా కుమ్మక్కై తమ భూమిలో మట్టిని అక్రమంగా తీసి అమ్మకం చేస్తున్నారని తెలిపారు. మాకు తెలిసిన వెంటనే మేము న్యాయ వ్యవస్థను ఆశ్రియంగా ఆ భూమి తమదేనని అందులో ఎవరూ దిగరాదని రెవెన్యూ అధికారులను రిజి స్ట్రేషన్ వారికి, భూ ఆక్రమణ పాల్పడిన వారికి నోటీసులు పంపడం జరిగిందన్నారు. అయినా ఆక్రమణ దారులు మరలా మా పొలంలో మట్టిని తవ్వి మా భూమిని పాడు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన రెవెన్యూ అధికారులను కోరారు.

## దాడులను ఎదుర్కొన్నప్పుడే హక్కులు కాపాడుకోగలం

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:




మనపై మన హక్కులపై జరిగే దాడులను ఎదుర్కొని నిలబడినప్పుడే మన హక్కులను మనం కాపాడుకోగలమని మంగళవారం ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో ఆ కమిటీ నగర మహాసభ సందర్భంగా ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఆరీఫ్ ఖాన్, రాష్ట్ర కోశాధికారి షంషేర్‌ఖాన్ అధ్యక్షతన మహాసభ ప్రారంభమైంది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా గౌరవ సలహాదారులు ఎన్ఆర్సీ జేఏసీ కన్వీనర్ మహ్మద్ బాబుబాయ్, ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మగ్బుల్ బాషా పాల్గొని వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మైనార్టీల పక్షాన మైనార్టీ వర్గాల పక్షాన నిలబడి మాట్లాడే వారు కరవయ్యారన్నారు. ఈ మహాసభ సందర్భంగా మైనార్టీల హక్కుల కోసం మనమందరం ఏకం కావాల్సి నం అవసరం ఉందన్నారు. ముస్లిమే ముస్లిం ఆస్తులను దోచేస్తుంటే కళ్లుండి గుడ్డి వారిగా నటిస్తున్న ఒక వర్గం. అన్ని తెలిసి మోసగిస్తున్న ఒక వర్గం వారు చెప్పే మాటల్లో బానిసలై పోతున్నారని వీటి నుంచి బయట పడడం కోసం ఆప్‌కి ఆవాజ్ పని చేయాలని అలా పని చేసినప్పుడే ఎదుటివారు భయపడి పోతారన్నారు. మహాసభలో సీనియర్ నాయకులు అబ్బాస్, మహాసభ ప్రతినిధులు అబిద్, ముస్తాక్, ఫయాజ్, హైదర్ మౌలాలి, మహబూబ్ హమీద్ ఖానం, నూర్‌మహ్మద్, అన్వర్, షర్ఫుద్దీన్, గౌస్‌మోదీన్ పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



ప్రతి గ్రామంలోనూ పంచాయతీ సెక్రటరీ ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలని పంచాయతీ శాఖ అధికారి ధనలక్ష్మి పేర్కొన్నారు. మంగళ వారం లక్కిరెడ్డిపల్లె, మద్దిరేవుల సచివాలయాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సకాలంలో విధులకు హాజరై ప్రజల సమస్యలపై ఆరా తీయాలన్నారు. ప్రతి సచివాలయంలోనూ ఆధార్ నమోదు కార్యక్రమం జరుగుతోందని అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లే పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ చెత్త నిల్వ కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. చెత్త నుంచి సంపదను తయారు చేసే కేంద్రాలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పట్నాయక్, పంచాయతీ సెక్రటరీ శివయ్య, సుదర్శన్‌రెడ్డి, హిమాం బాషా పాల్గొన్నారు.

# విద్యార్థుల్లోని ప్రతిభ అమోఘం

– సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని మహబూబ్ నగర్ తెలుగు ప్రాథమిక పాఠశాల యందు మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మదర్ తెరిసా ఫౌండేషన్ చైర్పర్సన్ చిత్తా ప్రజ్వాలరెడ్డి, స్థానిక ఎంపిటిసి మహబూబ్ పీరా, ప్రగతి శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభా అద్భుతమని పేర్కొన్నారు. అతి చిన్న వయస్సులో వారిలోని సృజనాత్మకను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించిన అధ్యాపకులు తల్లిదండ్రులు ప్రశంసనీయులు అన్నారు. ముందుగా ప్రధానోపాధ్యాయుడు రోశయ్య ముఖ్యఅతిథులను శాలువాలతో సత్కరిచారు. అనంతరం విద్యార్థులు ఎంతో నైపుణ్యంగా చేసిన పరికరాలను పరిశీలించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజానందరెడ్డి, లక్ష్మీదేవి, సుభాషిని, సిఆర్ పి నరసింహులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్లోకా ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

వేంపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :



వేంపల్లెలోని శ్లోకా ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్లోకా స్కూల్ కరస్పాండెంట్ బండి నవనీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన ప్రదర్శనలు పిల్లల మేథాశక్తిని పెంపొందిస్తాయని, మానసిక అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, ఎంఈవో వీరారెడ్డిలు పిల్లలు తయారు చేసి ప్రాజెక్టులను చూసి వారి ప్రతిభను అభినందించారు. ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ పిల్లలు రూపొందించిన అద్భుత రూపకల్పనలు తల్లిదండ్రులను, చూపరులను ఆకట్టుకున్నాయన్నారు.

## సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణలు చేయాలి

వేంపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :



విద్యార్థులు సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణలు చేయాలని వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి అన్నారు. పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ సైన్స్ పట్ల చూపిన ప్రతిభను గుర్తించి నోబెల్ బహుమతిని ప్రకటించిన రోజును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1 నుండి 9వ తరగతి వరకు అనేక ప్రాజెక్టులలో నమూనాలను తయారు చేసి ప్రదర్శించి వాటి గురించి విద్యార్థులు ఎంతమేర గ్రహించారో ప్రశ్నించారు. అనేక సందేశాలను నివృతి చేయడానికి సైన్స్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేనేజింగ్ డైరెక్టర్లు చైతన్య రెడ్డి, చేతన్‌రెడ్డి, తదితరులు పాల్గొని నమూనాలను చూసి హర్షం వ్యక్తం చేశారు.

## సకాలంలో పన్నులు చెల్లించాలి

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :



పులివెందుల పురపాలిక పరిధిలో ప్రజలు సకాలంలో ఆస్తిపన్ను, నీటి పన్ను చెల్లించాలని కమీషనరు నరసింహారెడ్డి సూచించారు. పులివెందులలోని ఆయా వార్డులలో మంగళవారం సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు. అన్నిరకాల పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

## గ్రామ సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడివో

రామాపురం.ఫిబ్రవరి28 ప్రభాతవార్త



మండలంలోని బండపల్లి పంచాయ తీ వెంకటరెడ్డి గారిపల్లి కసిరెడ్డిగారిపల్లి పంచాయతీలోని సూర్యనారాయణపురం, నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లిలో గ్రామ సచివాలయాలను మంగళం ఎంపిడివో హైదర్‌వలి ఆకస్మిక తనికీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టీ రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

## ఐదు మంది జూదరులు అరెస్ట్

95వేల రూపాయలు స్వాదీనం

చిన్నమండెం.ఫిబ్రవరి28 ప్రభాతవార్త

మండలంలోని చిన్నరసుపల్లి గ్రామ పరిసర ప్రాంతంలోని కొండల్లో జూద మాడుతున్న ఐదుగురు జూదరులును పోలీస్‌లు మంగళవారం పక్కా సమాచారం మేరకు ఎస్ఐ రమేష్‌బాబు సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 52 పేకాట ముక్కలు, 95వేల రూపాయలు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచ నున్నట్లు తెలిపారు.

## సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలి

–జిల్లా వైద్యాధికారి కొండయ్య

రాయచోటి. ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లాలోని వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను 100శాతం సాధించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డా.ఎన్.కొండయ్య కోరారు. మంగళవారం డిఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల సూపర్‌వైజ ర్ సిబ్బందితో జరిగిన నెలవారి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యులు మరియు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలను పొంది జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వారిగా ఆరోగ్య కార్యక్రమాలలో వారు సాధించిన ప్రగతిని సమీక్షించి ప్రస్తుతం జరుగుతున్న వివిధ కార్యక్రమాలను గురించి అవగాహన కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డా.శైలజ, డిఐఓ డా.ఉషశ్రీ, డిప్యూటి డిఎంహెచ్‌వో డా.మధుసూదన్‌రెడ్డి, ఆర్‌బిఎస్‌కె కోఆర్డినేటర్ డా.శేషగిరి బాబు, డిస్ట్రిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ డా.రియాజ్‌బేగ్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఓబు ల్‌రెడ్డి, జిల్లాలోని వివిధ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చిన నోడల్ అధికారులు, సిబ్బంది

# విద్యార్థులు సైన్స్‌తో పాటు భారతీయ సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిది

–జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి

రాయచోటి. ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



విద్యార్థులు సైన్స్‌తో పాటు భారతీయ సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఎంతో ఉందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని సన్‌రైజ్ స్కూల్ ఆద్వర్యంలో ఎస్.వి.విద్యామందిర్ పాఠశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా విద్యాధికారి రాఘవరెడ్డి, పిల్లల వైద్యులు బయారెడ్డి పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి ముందు డా.బయ్యారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. డా.బయారెడ్డి మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతకు సాన పెట్టే విధంగా ఉందన్నారు. వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలని జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి అన్నారు. సర్ సివి రామన్ ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు కూడా మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని స్కూల్ డైరెక్టర్ డా.సుధాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాయచోటి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మహమ్మద్, చాన్‌బాషు, ఎస్.వి.విద్యామందిర్ కరస్పాండెంట్ రమణారెడ్డి, హెడ్ మాస్టర్ రెడ్డెప్పరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రగతికి ఆధారం విజ్ఞాన శాస్త్రం

–తహశీల్దార్ దైవాదీనం

గాలివీడు. ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ప్రపంచ ప్రగతికి ఆధారం విజ్ఞాన శాస్త్రం అని తహశీల్దార్ దైవాదీనం పేర్కొన్నారు. సర్‌సివి రామన్ జన్మదినోత్సవం సందర్భంగా రవిచంద్ర పాఠశాలలో సైన్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల తహశీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రబలుతున్న ఎంతటి ప్రమాధకరమైన వ్యాధులుకైనా కొన్ని రోజులులోనే విరుగుడు మందులు మరియు చికిత్సలు అందుబాటులోకి రావడం విజ్ఞాన శాస్త్రం చలువే అని ఆయన తెలియజేశారు. తదుపరి పలువురు చిన్నారులు తయారు చేసిన సైన్స్ నమూనాలను ఆయన ఎంతో ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సింటో ఇమ్మాన్యుయెల్, సైజు థామస్, ప్రిన్సిపల్ బినయ్ ప్రాన్సిస్ ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

–ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి

సంబేపల్లి.ఫిబ్రవరి28 ప్రభాతవార్త




విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించుకోవాలని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి కోరారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. వినూత్నంగా విద్యార్థుల ప్రదర్శించిన సైన్స్ నమూనాలు పలువురిని అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్‌తో సివి రామన్ ప్రపంచ వైజ్ఞానిక రంగంలో బారతదేశపు కీర్తి బావుటాను ఎగురవేసిన రోజు ఫిబ్రవరి 28వ తేదీ అన్నారు.అందుకు గుర్తుగా ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. దేశం అభివృద్ది చెందాలన్నా, మానవ మనుగడకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలన్నారు. ఏపిజె అబ్దుల్ కలాం, సర్‌సివి రామన్, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ తదితర మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవలన్నారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రామయ్య, నబీరసూల్, రామక్రిష్ణనాయక్, రవీంద్రరాజు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సైన్స్ దినోత్సవం

నందలూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం స్థానిక నందలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఇన్‌ఛార్జ్ హెచ్ం శివశంకర్‌రెడ్డి, సైన్స్ ఉపా ధ్యాయులు ఎన్ఎస్‌కె రెడ్డి, శివప్రసాద్, సరోజినిదేవి, రాగసుధల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సివిరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు, సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాలు అంశాలపై సైన్స్‌ఫేర్ పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా ఎస్.రౌఫ్‌బా ష, ఎ.చక్రపాణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, పుణ్యవతి, కృష్ణయ్య,

## వాహనాలు తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

దువ్వూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



ఈనెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున అందులో భాగంగా మండలానికి కేటాయించిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం మంగళవారం వివిధ చోట్ల వాహనాలు తనిఖీ చేపట్టారు. మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రమణ్యంలను ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులుగా నియమించారు. దువ్వూరులోని పలు ప్రాంతాల్లో, చింతకుంట వద్ద వివిధ వాహనాలు తనిఖీ చేశారు. కార్లు, ఇన్నోవా తదితర వాహనాల్లో ఏవైనా ఎమ్మెల్సీ అభ్యర్థులు డబ్బు తరలిస్తున్నారా అని తనిఖీ చేశారు. ఈ తనిఖీలు కొనసాగుతాయన్నారు.తనిఖీల్లో ఎటువంటివి లభించలేదని స్క్వాడ్ సభ్యులు తెలిపారు.

# గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు సమన్వయ సమావేశం

చిట్వేలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్' అను కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఆర్‌కె కళ్యాణమండపం నందు నిర్వహించారు. ఎమ్మెల్యే కొరముట్ల మాట్లాడుతూ మీరు ఇరువురు సమన్వయంతో ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వం ఏం చేసింది? మన ప్రభుత్వంలో ఏం చేస్తున్నాము అనే తేడాను ప్రజలకు తెలియజేయాలన్నారు. మనం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించి వారికి భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో కోడూరు ఎన్నికల పరిశీలకులు పులి సునీల్, మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు ఎల్వి మోహన్‌రెడ్డి, ఎంపిపి చంద్ర, గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, లింగం లక్ష్మీకర్, మోసాటి బుజ్జమ్మ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భారత కీర్తిని చాటిన సి.వి.రామన్

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



భారత కీర్తిని చాటిన సి.వి.రామన్ సేవలు మరువలేనివని ఏవిఆర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రంతుల్లా అన్నారు. మంగళవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రంతుల్లా మాట్లాడుతూ సైన్స్ అనేది ఒకప్పుడు తత్వ శాస్త్రంలో భాగంగా ఉండేదని, కాలక్రమేనా అనేక ప్రత్యేక శాస్త్రాలుగా విభజించబడి సమస్త జీవరాశుల జీవనానికి కారణమైందన్నారు. అనేక మంది శాస్త్రవేత్తలు అనేక విషయాలను కనుగొనడమే గాక మన భారత దేశంలో సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొని ప్రపంచ మేధావుల సరసన చేరడం నోబెల్ బహుమతి పొందిన భారతరత్న బిరుదు పొందిన ఈ రోజున ఆయన గుర్తుగా నేడు జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శనగా ఉంచి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### సరస్వతీ పాఠశాలలో సైన్స్ డే :

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో ఉండే సరస్వతీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ కాకా సుబ్రమణ్యం యాదవ్ ఆధ్వర్యంలో సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం యాదవ్ మాట్లాడుతూ సి.వి.రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన చంద్రశేఖర వెంకటరామన్ తన పరిశోధనల ఫలితాన్ని ధృవీకరించిన రోజుగా 1987 పిబ్రవరి 28 నుండి జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవాలని మన ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రామ్మోహన్ రెడ్డి విజ్ఞాన పరికరాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హరికుమార్, హజరత్ యాదవ్, మల్లికార్జున, గౌరీ శంకర్, కరీం బాష, వసంత, సునీత, మౌనిక, దేవి, కరిస్మా, లత, ఉమ, రంగాచార్యులుతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశోధనలపై పట్టు కలిగి ఉండాలి

బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



విద్యార్థులు చదువుతో పాటు వివిధ రకాల సాంకేతిక పరిశోధనలపై పట్టు కలిగి ఉండాలని శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయురాలు బి.పి.సరోజినీదేవితో పాటు ఆర్.నాగమణి పర్యవేక్షణలో విద్యార్థులు పలు రకాల పరికరాల ప్రదర్శనలు ప్రదర్శించారు. సి.వి.రామన్ నోబెల్ బహుమతి పొందిన రోజున భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. 6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు ఎక్స్ ఇబైట్‌ను ప్రదర్శించడం జరిగింది. కరోనా సమయంలో ప్రజలు అధిక శాతం ఫంక్షన్‌లకు హాజరైనపుడు అవసరమైన మాస్కులు ఇచ్చే ఎక్స్ ఇబైట్ ఫంక్షన్‌హాల్ లోనికి వెళ్ళే వారిని గుర్తిం చే ఎక్స్ బైట్ వాహన ప్రమాదాలను ఎలా నివారించవచ్చో ఎక్స్ ఇబైట్ ఆటో మేటిక్‌గా ఇనుము తుప్పు పట్టడానికి అవసరమైన పరిస్థితులను తెలిపే ఎక్స్ బైట్ ను సుధారాణి, సుస్మిత, వసుమతి, అక్షయ విద్యార్థులకు చక్కగా వివరించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు లక్ష్మీదేవితో పాటు తెలుగు పండితులు లెక్కల కొండారెడ్డి ఆధ్వ ర్యంలో వివిధ రకాల ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు.

## పుల్లంపేటలో నేషనల్ సైన్స్‌డే

పుల్లంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీశివపార్వతి ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫిబ్రవరి 28 సివి రామన్ పుట్టిన రోజు సందర భంగా ఈ నేషనల్ సైన్స్‌డే వేడుకలను జరుపుకుంటున్నట్లు పాఠశాల యాజమాన్యం సోము బాలాజీబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పివిజిపల్లెలో...**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని పివిజిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగినట్లు ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయుడు శివశంకర్ రాజు, గౌరీదేవి, గణితశాస్త్ర ఉపాధ్యాయిని సుజిత విద్యార్థులచే నిర్వహించిన వివిధ రకాల సైన్స్, గణిత ప్రాజెక్టులు విద్యార్థులను అలరించాయి. ఈ సందర్భంగా వకృత్వ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేసినట్లు ఉపాధ్యాయులు గంగనపల్లె తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులను అన్ని తరగతుల విద్యార్థులు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రికెట్‌కు వెంకట సాయిసాకేత్ ఎంపిక

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న గుడిపాటి వెంకటసాయి సాకేత్ అనే విద్యార్థి జాతీయస్థాయిలో క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఏజీఎం నాగిరెడ్డి తెలిపారు. ఇటీవల మచిలీపట్నంలో అండర్-14 విభాగంలో ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో అద్భుత ప్రతిభ కనపరచిన సాయి సాకేత్‌ను జాతీయస్థాయికి ఎంపిక చేశారు. తాను జాతీయ స్థాయిలో ఎంపిక కావడానికి కారణమైన పాఠశాల ఏజిమ్ నాగిరెడ్డి, కోచ్ అహ్మద్ బాషా, తన తల్లిదండ్రుల కృషి మరువ లేనిది అన్నారు. భవి ష్యత్తులో ఇండియా టీంలో ఆడాలన్నదే తన కోరిక అని తెలిపారు. ప్రొద్దుటూరు త్రీ టౌన్‌లో హెడ్ కాని స్టేబుల్ గా పని చేస్తున్న తండ్రి వెంకటేశ్వర్లు సాయి సాకేత్ ఇండియా టీం తరపున పాల్గొని జాతీయస్థాయిలో రాణించాలన్నదే తన కోరిక అన్నారు.

# ఎస్‌బివిఆర్ డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవం

బద్వేలు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



ఎస్‌బివిఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ శ్రేయస్సు కోసం ప్రపంచ విజ్ఞాన శాస్త్రం సైన్స్ అనే అంశంపై ఆధారపడి ఉందన్నారు. సైన్స్ అనేది ఒకప్పుడు తత్వశాస్త్రంలో భాగంగా ఉండేదని, కాలక్రమేనా అనేక ప్రత్యేక శాస్త్రాలుగా విభజించబడి సమస్త జీవరాశుల జీవనానికి కారణమైందన్నారు. అనేక మంది శాస్త్రవేత్తలు అనేక విషయాలను కనుగొనడమే గాక మన భారత దేశంలో సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొని ప్రపంచ మేధావుల సరసన చేరడం నోబెల్ బహుమతి పొంది భారతరత్న బిరుదు పొందిన ఈ రోజున ఆయన గుర్తుగా సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధ్యాపకులు డా॥ సుబ్బరాయుడు, డా॥ రవీంద్రా రెడ్డి, సుబ్బరాయుడు, సంటెయ్య, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఈశ్వరయ్య మరియు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌ఫేర్ ఒక అద్భుతం : పంజం

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని డాల్ఫిన్‌డేల్ పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్‌ఫేర్ పురస్కరించుకొని డాల్ఫిన్‌డేల్ పాఠశాలలో విద్యార్థులు చక్కటి సైన్స్‌ఫేర్‌ను ఏర్పాటు చేసినట్లు అందులో విద్యార్థులు చూపించిన ప్రతిభను మరువరానిదని డాల్ఫిన్‌డేల్ పాఠశాల అధినేత పంజం సుకుమార్‌రెడ్డి, పంజం సుజనిలు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు సైన్స్‌ఫేర్‌ను దృష్టిలో ఉంచుకొని పలు కళాత్మక దృశ్యాలను ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల పనితీరులో అద్భుత ప్రతిభను కనబరిచారని వారు అన్నారు. ముఖ్యంగా ప్రతియేటా తమ పాఠశాలలో సైన్స్‌ఫేర్‌ను నిర్వహిస్తున్నామని విద్యార్థుల తెలివితేటలను, విజ్ఞానాన్ని వెలికితెచ్చేందుకు పాఠశాలలో విద్యార్థుల మేధస్సును తెలుసుకోవచ్చన్నారు. అదేవిధంగా విద్యార్థులు చూపించిన ప్రతిభ మరువరానిదన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకుమార్, చెంగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్వేలిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

వివిధ ప్రయోగాలతో పిల్లల ప్రదర్శనలు : అలరించిన నృత్యప్రదర్శనలు

చిట్వేలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



1928 ఫిబ్రవరి 28న భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ రూపొందించిన 'రామన్ ఎఫెక్ట్'కు గుర్తుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారు. అట్టి దినోత్సవాన్ని చిట్వేలి మండల పరిధిలోని శ్రీసాయి వికాస్ హైస్కూల్లో కరస్పాండెంట్ తిరుమల చిన్నరెడ్డయ్య, హెచ్ఎం షాజి భాస్కర్ అధ్యక్షతన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో, శ్రీపద్మావతి హైస్కూల్లో హెచ్ఎం వెంకటేశ్వరబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అనాగరికత నుంచి నాగరికత వైపు మనిషి అభివృద్ధి చెందడానికి మూల కారణం సైన్స్ అని అన్నారు. సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందిందో మనందరికీ తెలుసు అని వారు గుర్తు చేశారు. సివి రామన్ కాంతి ప్రసరణపై చేసిన ప్రయోగానికి 1930లో నోబుల్ బహుమతి లభించిందని వారు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను తయారు చేసి తమ తమ పాఠశాలల ఆవరణలో ప్రదర్శించారు. తర్వాత పిల్లలకు క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు యుగంధర్, ప్రసన్నలక్ష్మీ, వెంకటసుబ్బయ్య, కళావతి, దుర్గరాజు, రాజశేఖర్, డేవిడ్, చిన్నబాబు, మస్తాన్, జగన్, విద్యార్థిని విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

–కొండూరు శ్రీనివాసరాజు

రాయచోటి టౌన్.ఫిబ్రవరి28 ప్రభాతవార్త



ప్రతి విదా ్యర్థి చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించుకోవాలని ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని జాతీయ సైన్స్ డే సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొండూరు శ్రీనివాస రాజు కోరారు. స్థానిక నేతాజి సర్కిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28న సివి రామన్ ఎఫెక్ట్ ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని భౌతిక శాస్త్రంలో సివి రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఆయన గౌరవార్థం ఆ తేదీని సైన్స్ డేగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దేశం అభివృద్ధి చెందాలన్నా, మానవ మనుగడకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలన్నారు. ఏపిజె అబ్దుల్ కలాం, సర్‌సివి రామన్, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ తదితర మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవలన్నారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్తిని విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు వ్యాసరచన వకృత్వ క్విజ్ పోటీలు పలువురిని అబ్బురపరిచాయి. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పి.ఖాదర్‌బాష, ఎస్.తౌఫిక్ అలీ, జి.వెంకటరమణ, డి.పవన్‌కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రకు అపూర్వ స్పందన

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అపురూప స్పందన లభిస్తున్నదని రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్య క్షులు, తెలుగు దేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం నుండి చేపట్టిన పాదయాత్రలో ఏకీభవంగా నడుస్తున్నామని, చరిత్రలో నారా లోకేష్ పాదయాత్రకు జనాధరణ అపురూపమని అన్నారు. ముఖ్యంగా జన ఆకర్షణతో నారా లోకేష్ పాదయాత్రకు జన నీరాజనం అద్భుతమని వారు అన్నారు. రాష్ట్రంలో నరరూప పరిపాలనకు తుదిఘట్టం పాదయాత్రతో అంతమొందిస్తామని అన్నారు. నారా లోకేష్ పాదయాత్ర దెబ్బకు వైసిపి వారి దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుందని వారు అన్నారు. మరోమారు తెలుగుదేశం అభ్యర్థులు నారా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేస్తారని, ప్రజలు ఎప్పుడెప్పుడు అంటున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్, కూని చంద్రయ్య, సూర్యప్రకాష్‌నాయుడు, దినేష్‌నాయుడుతో పాటు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.